ప్రత్యేక అనుబంధం

నవతెలంగాణ

మహబూబ్‌నగర్| గురువారం
15 ఆగస్టు - 2024

ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం

వార్షికోత్సవం

ఆగస్టు 15 నాడు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడమా !

ఆవిష్కరించడమా ?

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 78 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా దేశ వ్యాప్తంగా ఏర్పాట్లు జరిగాయి. ఈ సందర్భంగా ఈ నాటి విద్యార్థులకు, యువతరానికి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ప్రాధాన్యత తెలియ జేయాల్సిన అవసరం, ఆవశ్యకత తల్లిదండ్రులపై, ఉపాధ్యాయులపై, స్వచ్ఛంద సంస్థలపై, పత్రిక యాజమాన్యం పై ఎంతైనా ఉంది. ఈ రోజులలో బుక్ కల్చర్ పోయి లుక్ కల్చర్ రావడం, ఆంగ్ల వ్యామోహం పెరగడం, కంప్యూటరీకరణ వలన స్వాతంత్ర్య దినోత్సవ, రిపబ్లిక్ దినోత్సవ (గణతంత్ర దినోత్సవ) ప్రాధాన్యత తెలియడం లేదు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని, గణతంత్ర (రిపబ్లిక్) దినోత్సవాన్ని జాతీయ పర్వదినాలుగా, జాతీయ పండుగలుగా జరుపుకోకుండా సెలవుదినాలుగా గడిపేయడం ఆందోళన కరమైన విషయం. స్వాతంత్ర్య దినోత్సవ, గణతంత్ర (రిపబ్లిక్)దినోత్సవ వేడుకల సందర్భంగా ఎగరవేసే త్రివర్ణ పతాకాన్ని మన తెలుగు రాష్ట్రాలకు చెందిన పింగళి వెంకయ్య రూపొందించడం మన దేశ వ్యాప్తంగా తెలుగు రాష్ట్రాలకు ఎంతో గర్వకారణం.ప్రతిజ్ఞ తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లాకు చెందిన పైడిమర్రి సుబ్బారావు రాయడం ఎంతో గర్వ కారణం. అభినందనీయం. మన దేశం రెండు వందల సంవత్సరాలు బ్రిటిష్ పాలకుల పాలనలో మగ్గిన తరువాత అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు పోరాటాలు, ఉద్యమాలు, త్యాగాలు, బలిదానాల ఫలితంగా స్వాతంత్ర్యాన్ని సాధించగలిగాము. గాంధీ, నెహ్రూ లాంటి శాంతి యోధులు, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్ (నేతాజీ) లాంటి విప్లవ యోధులు, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి వీర వనితలు ఎంతో మంది తమ ప్రాణాలను, ఆస్తులను, అంతస్తులను, భవిష్యత్తును లెక్కచేయకుండా వివిధ పద్ధతుల్లో ముఖ్యంగా శాంతి, అహింస, విప్లవ పద్ధతుల్లో వీరోచితంగా, విరామం లేకుండా తుపాకీ గుళ్ళకు, లాఠీ దెబ్బలకు, జైలు శిక్షలకు భయపడకుండా ప్రాణాలను తృణప్రాయంగా భావించి చేసిన పోరా టాలు, ఉద్యమాల ఫలితమే ఈ రోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్యం. ఈనాటి విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేసి విదేశాలకు వెళ్లి డాలర్ లోకంలో విహంగ వీక్షణ చేయడం తప్ప దేశభక్తి, దేశం పట్ల గౌరవం, దేశం పట్ల ప్రేమ, ఆప్యాయత, అనురాగం, ఆత్మీయత, అభిమానం, అనుబంధం లేకపోవడం విచారించదగిన విషయం.ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన మన దేశంలో చదివి విదేశాల్లో ఉన్నత చదువుల కోసమని వెళ్లి అక్కడే ఉద్యోగాలు చేస్తూ డాలర్ లు సంపాదించడమే తమ జీవిత ధ్యేయంగా లక్ష్యంగా భావిస్తున్నారు. తల్లిదండ్రులు చిన్నప్పటి నుంచి మనదేశ గొప్పదనాన్ని మన దేశ సంస్కృతి సంప్రదాయాలు ఆచార వ్యవహారాల గురించి తెలియజేయకపోవడం చిన్నప్పటి నుండి కాన్వెంట్ చదువులంటూ జేఈఈ మెయిన్స్, ఐఐటీ, సాఫ్ట్ వేర్ అంటూ మన దేశ స్వాతంత్ర్యం సిద్ధించడానికి స్వాతంత్ర్య సమర యోధులు చేసిన త్యాగాలను చెప్పడం లేదు...స్వాతంత్ర్యోద్యమంలో స్త్రీ, పురుషులు, కుల, మత, ప్రాంత, వర్గ,వర్ణ,భాషబేధాలు లేకుండా తమ విద్యను, జీవితాలను త్యాగం చేశారు.

రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యవాదుల నుండి భారతదేశం 1947 ఆగష్టు 15 నాడు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాన్ని పొందింది.ప్రతి సంవత్సరం ఆగస్టు 15 నాడు బిటీష్ పాలన నుండి మన దేశం స్వాతంత్ర్యం పొందిందని సూచించడానికి త్రివర్ణ పతాకాన్ని పైకి లాగి ఎగురవేస్తారు.తర్వాత వివిధ రాష్ట్రాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.ఆగస్టు 15 నాడు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మన దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో ప్రధాన మంత్రి, రాష్ట్రాలలో ముఖ్యమంత్రులు రాష్ట్రాల రాజధానులలో తెలంగాణ రాష్ట్రంలో గోల్కొండ కోటలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మువ్వెన్నెల జెండా ఎగురవేయడం జరుగుతుంది.మన దేశ రాజధాని ఢిల్లీలోని రాజ్ పథ్ లో రాష్ట్రపతి వివిధ రాష్ట్రాల రాజధానులలో ఆ రాష్ట్రాల గవర్నర్లు మన తెలంగాణ రాష్ట్రంలో సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తారు.

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించడానికి దేశభక్తి సినిమాలను సినిమా థియేటర్లలో ప్రదర్శింపజేసి ఉచితంగా విద్యార్థులకు,ఉపాధ్యాయులకుఅనుమతించాలి.దేశభక్తిని పెంపొందించే గేయాలు, పాటలు, నాటకాలు, ఏకపాత్రాభినయాలు, నాటిక లలో పోటీలను నిర్వహించి వారికి బహుమతులను ఇచ్చి ప్రోత్సాహించాలి.1947 ఆగష్టు 15 నుండి నేటి వరకు 78 సంవత్సరాల నుండి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కుల, మత, ప్రాంత, వర్గ, వర్ణ, భాష, స్త్రీ, పురుష భేదం లేకుండా ప్రపంచం లో భారతీయులు ఎక్కడ ఉన్నా జాతీయ పర్వదినం (పండుగ దినం) గా జరుపుకుంటున్నాము.

మత్తు రహిత జిల్లాగా మారుద్దాం

- అదనపు కలెక్టర్(రెవెన్యూ)ఇన్‌చార్జీ టీ. శ్రీనివాసరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఇన్‌చార్జీ టీ.శ్రీనివాస్ రావు అధికారులకు ఆదేశించారు. బుధవారం ఐ డీ ఓ సీ లోని తన ఛాంబర్‌లో మాదక ద్రవ్యాల నిర్మూలన నార్కోటెక్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో నిషేధించబడిన మత్తు పదార్థాల సరఫరా లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు, కళాశాలల వద్ద డ్రగ్స్ ను విక్రయించకుండా పూర్తి నిఘా పెట్టాలన్నారు. జిల్లాలో గంజాయి సాగు జరుగ కుండా అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని తెలిపారు. ప్రత్యేకంగా రైల్వే స్టేషన్, బస్ స్టేషన్లలో గట్టి నిఘా పెట్టాలన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మత్తు పదార్థాలను ప్రజలు వినియోగించకుండా, యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ప్రజల్లో విస్తృత ప్రచారం చేసి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ నోడల్ అధికారి యం.హృదయ రాజు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్ , ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పర్వేజ్ అహ్మద్, డి.టి.ఎఫ్ ఇన్స్పెక్టర్ సాయిధి రెడ్డి, సెక్టోరల్ ఆఫీసర్ ఎస్తేరు , జిల్లా బాలల సంరక్షణ అధికారి బి. నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ - నారాయణపేట

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని స్వచ్ఛంద సంస్థకు అప్పజెప్పొద్దని బిల్లులు రెగ్యులర్గా రావాలని తదితర సమస్యలతో నారాయణపేట జిల్లా దామరగిద్ద తాసిల్దార్ కు సీఐటీయూ నాయకులు జోషి ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి జోషి , వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి శివకుమార్ , మధ్యాహ్నం భోజనం కార్మికులు సుశీలమ్మ , హుస్సేనమ్మ , కాశమ్మ , అంజిలమ్మ , మమత బాయి తదితరులు పాల్గొన్నారు.

మరికల్ పోలీసులకు భారీ కేడ్స్ వితరణ

మరికల్ : మరికల్ పోలీస్ స్టేషన్‌కి ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ డైరెక్టర్ చెన్నారెడ్డి బుధవారం సీఐ రాజేందర్‌రెడ్డి, ఎస్సైమురళి సమక్షంలో పోలీసులకు 10 బారికేడ్స్ అందజేశారు.

విరాళాల సేకరణ

నవతెలంగాణ - నారాయణపేట

కేరళ రాష్ట్రంలోని వాయినాడు జిల్లాలో వరదల్లో సర్వం కోల్పోయిన వారిని ఆదుకోవాలని మనకు తోచిన మేరకు సహకారం అందించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి నరహరి విద్యార్థినీ, విద్యార్థులను, ఉపాధ్యాయులను, ప్రజలను కోరారు. బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయార్థం విరాళాలను సేకరించారు. వరదల వలన వాయినాడు ప్రజలు ఆస్తులు అంతస్తులుతో పాటూ కుటుంబ సభ్యులను, ఆప్తులను పోగొట్టుకొని పుట్టెడు దుఃఖంలో ఉన్నారని, ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న వారికి మానవత్వంతో మనమందరం అండగా ఉండాలని ఆర్థికంగా మన వంతు అండగా నిలవాలని కోరారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో పలు విద్యాసంస్థలను హంసవాణి స్కూల్ విద్యార్థులు, స్ఫూర్తి డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, బాబు జగ్జీవన్ రామ్ ఒకేషనల్



కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం వారికి తోచిన సహాయ సహకారాలు అందించారు. బుధవారం రెండు వేల రూపాయలు విరాళాలు సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు భాను ప్రకాష్, వెంకటేష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

బాంబు స్క్వాడ్ పోలీస్ జాగిలాలతో తనిఖీ



నవతెలంగాణ - నారాయణపేట

స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. బాంబ్ నిర్వీర్య పోలీస్ బృందం, పోలీస్ జాగిలలతో బుధవారం నారా యణపేట జిల్లా కేంద్రంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్, కలెక్టర్ కార్యాలయ ఆవరణలో, జిల్లా కోర్టు, వివిపి గెస్ట్ హౌస్, జనసా మర్థ్యం గల ప్రదేశాలలో, బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో ఎక్కడైనా అనుమానాస్పద వస్తువులు, బ్యాగులు, సంచులు, వాహనాలు ఏమైనా ఉంటే పోలీసు లకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఏజీపీగా న్యాయవాది మధు



నవ తెలంగాణ - అలంపూర్

అలంపూర్ జూనియర్ సివిల్ కోర్టు నందు ఏజీపీ (అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్) గా న్యాయవాది ఏ.మధు బుధవారం జూనియర్ సివిల్ జడ్జీ కమలాపురం కవిత సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. సహచరన్యాయవాదులు ఏజీపీకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏజీపీ మధు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నాగరాజు, శ్రీనివాసులు, కిషన్ రావు, విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విషజ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

నవతెలంగాణ - నారాయణపేట

విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. బుధవారం కలెక్టర్ జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఇప్పటిదాకా ఎన్ని డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాల కేసులు నమోదయ్యాయని వైద్య అధికారులను అడిగారు. 6 డెంగ్యూ,193 వైరల్ జ్వరాల కేసులు నమోదు అయినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. మలేరియా కేసులు నమోదు కాలేదని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డెంగ్యూ కేసులు ఎక్కడి నుంచి వస్తున్నాయని, వారి వివరాలను సేకరించాలన్నారు. కేసులు నమోదైన గ్రామాలు, ప్రాంతాలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డెంగ్యూ నిర్ధారణ పరీక్ష ర్యాపిడ్ కిట్స్ ఉన్నాయా? రోజులో ఎన్ని పరీక్షలు నిర్వహిస్తున్నారు.?ఇంకా మనకు అవసరమైన కిట్స్ గురించి వివరాలు ఇవ్వాలన్నారు. మందుల కొరత విషయమై వైద్యులతో చర్చించారు. కొరత ఉన్న మందుల నివేదిక ను తనకు అందజేయాలన్నారు. ఆసుపత్రిలో పడకల కొరత ఉందని వైద్య సిబ్బంది కలె క్టర్ దృష్టికి తీసుకొచ్చారు. పారిశుధ్య సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్, సెక్యూరిటీ సిబ్బంది అవసరమని కలెక్టర్ కు వివరించారు. బ్లడ్ బ్యాంక్ లో నిల్వ ఉన్న బ్లడ్ వివ రాలను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది కలెక్టర్ కు తెలిపారు. ఆస్పత్రి లో సదరం క్యాంప్‌కు సంబంధించిన సర్టిఫికెట్లను ఏరోజుకారోజు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంకిషన్, సూపరింటెండెంట్ డాక్టర్ రంజిత్, అర్ఎంఓ పావని,ఆసుపత్రివైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చాలి..

నారాయణపేట జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం బచ్పన్ బచావో ఆందోళన్ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ అందె వెంకటేశ్వర్లుతో కలిసి సమావేశం నిర్వహించారు. నారాయణపేట ను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడాని కి జిల్లాలోని కౌమారదశ బాలలను గుర్తించి బడి బయట ఉన్న బాల లను పాఠశాలలో చేర్పించడం, గ్రామస్థాయిలో బాలిక గ్రూపులు ఏర్పరిచి వారికి శిక్షణ ఇవ్వడం , బాల్య వివాహాలు, బాల కార్మికులుగా మారకుండా ఉండే విధంగా తయారు చేయాలని చర్చించారు. బాలల హక్కులు, బాలలకు సంబంధించిన అన్ని చట్టాలపై అవగాహన కల్పించి బాల్యవివాహాల రహిత, బాల కార్మిక రహిత జిల్లాగా నారాయణపేట జిల్లా ఉండాలని కోరారు. వారంలోగా బాలిక మండళ్ల లోని బాలికలకు శిక్షణ కార్యక్రమాలకు సంబంధించి యాక్షన్ ప్లాన్ చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయ డీసీపీఓ తదితరులు పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి

- కలెక్టర్ బీ. ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ మెరుగైన వైద్య సేవలను అందించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ సూచించారు. బుధవారం గద్వాలలోని ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు వైద్య సేవలు సమీక్షించారు. డయాగ్నొస్టిక్ సెంటర్ , బ్లడ్ బ్యాంక్ , మెడికల్ స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. డయాగ్నొస్టిక్ సెంటర్ కు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి పంపిస్తున్న శాంపిల్స్, విష జ్వరాలు, డెంగ్యూ మలేరియా కేసులపై ఆరా తీశారు. ప్రతి రోజు ఎంత మంది రోగులు వస్తున్నారు.. వారికి వైద్యం, వైద్య పరీక్షలు ఎలా అందిస్తున్నారు.. ఎంత మంది మెరుగయ్యారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సేవల కోసం వచ్చే రోగులకు మెరుగైన సేవలను పారదర్శకంగా అందించాలని అన్నారు. ప్రజలకు అన్ని రకాల మెడికల్, డయాగ్నోస్టిక్ టెస్టులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయన్నారు. రాపిడ్ టెస్ట్ చేసే విధానాన్ని స్వయంగా పరిశీలించారు. సీజనల్ వ్యాధుల నివారణకు సంబంధించిన మందులను అందుబాటులో ఉంచాలని అన్నారు. బ్లడ్ బ్యాంక్‌లో డెంగ్యూ రోగులకు ప్లేట్‌లెట్స్ ఎక్కించే ఎస్‌డీపీ (సింగిల్‌డోనర్ ప్లేట్‌లెట్) మిషన్‌ను పరిశీలించి, యంత్రాన్ని వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. అనంతరం ఫార్మసీ కేంద్రాన్ని పరిశీలించారు. మందుల స్టాక్ రిజిస్టర్ వివరాలను, అందుబాటులో ఉన్న అన్ని రకాల మందులను స్వయంగా పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారని, వీటిని ప్రజలు వినియోగించుకోవలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీ.ఎం.హెచ్.ఓ సిద్దప్ప, సూపరింటెండెంట్ వినోద్, పాథలజిస్ట్ డాక్టర్ చైతన్య,ఫార్మసిస్ట్ వెంకటస్వామి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అలసత్వం తగదు

- అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్



నవతెలంగాణ - నారాయణపేట

విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించ రాదని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా దామరగిద్ద ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధి హామీ కార్యాలయసిబ్బందితో మాట్లాడుతూ ఉపాధి హామీ పనులలో అలసత్వం ప్రదర్శించరాదని పనులు ప్రణాళిక బద్ధంగా చేయాలన్నారు. మొక్కలు నాటడం నర్సరీల నిర్వహణ తదితరు అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి వర్షపు నీటి సంరక్షణ కొరకు తీసుకుంటున్న చర్యలను గురించి పరిశీలించారు. పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని ఎంపీడీవో, ఏపీవో, పంచాయతీ కార్యదర్శి, హెడ్మాస్టర్లకు సూచించారు. అంతకు ముందు అదనపు కలెక్టర్ దామరగిద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. డెంగ్యూ, వైరల్, మలేరియా లాంటి జ్వరాల కేసుల గురించి ఆరా తీశారు. జ్వర ప్రభావిత ప్రాంతాలపై దృష్టి సారించి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ఔషధాల లభ్యత , ర్యాపిడ్ టెస్ట్ కిట్‌లు, బ్లడ్ బ్యాంక్ ప్లేట్‌లెట్ కాంపోనెంట్ యాక్సెస్ ఇన్‌కేస్ ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి : బీఎస్పీ

నవతెలంగాణ - గట్టు

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి బండారి ఎస్. రాజు అన్నారు. బుధవారం మండల పర్యటన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీ పథకాలలో భాగంగా పేదలకు ఇందిరమ్మ ఇళ్లపై కాంగ్రెస్ ప్రభుత్వం మౌనం వహిస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లపై ప్రతిపాదనలను పంపకుండా నిర్లక్ష్యంగా వహిస్తుందన్నారు. గ్రామాలలో నిజమైన లబ్ధిదారులను గుర్తించేందుకు ప్రభుత్వం తక్షణమే ప్రతి పాదనలను పంపాలని డిమాండ్ చేశారు. వృద్ధులు, వికలాంగులు, వితం తువులకు పింఛన్లను పెంచు తామన్న హామీపై ఇప్పటివరకు మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. ఇందిరమ్మ ఇల్లు, పింఛన్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మల్ద కల్ మండలం అధ్యక్షులు ఉల్లి గడ్డలు గోవింద్, ప్రధాన కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం : ఎస్పీ

నవతెలంగాణ - నారాయణపేట

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులకు నార్కోటిక్ డ్రగ్స్ టెస్ట్ కిట్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత మాదక ద్రవ్యలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తు కోసం బాటలు వేయాలని అన్నారు. మాదకద్రవ్యాలు, డ్రగ్స్ పై యువతకు, విద్యార్థులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించా లన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్ వైపు అడు గులు వేయాలన్నారు. సమాజంలో ప్రభుత్వం నిషేధించిన కొన్ని రకాల మాదక ద్రవ్యాలను సమూలంగా నిర్మూలి ంచ డంలో యువత పోలీసులకు సహకరించాలని కోరారు. యువ కులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారుతుందని అన్నారు. నేరా ప్రవృత్తి పైపు దారితీ స్తుందని ఈ విషయం ప్రతి ఒక్కరూ గమనిం చాల న్నారు. ఇప్పటి నుంచి జిల్లాలో మాదాక ద్రవ్యాలు సేవిస్తే డ్రగ్స్ టెస్ట్ కిట్స్ ద్వారా తనిఖీలు నిర్వహించడం జరుగు తుందని టేస్టుల్లో పాజిటివ్ వస్తే అట్టి వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకో నున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్. లింగయ్య, సీఐ లు శివశంకర్, చంద్ర శేఖర్, రాజేందర్ రెడ్డి, ఎస్సైలు బాల వెంకటరమణ, సునిత తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. నారాయణపేట జిల్లాలోని అన్ని పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ యువత శత్రువు అనే అంశంపై బుధవారం వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. వారికి పోలీస్ స్టేషన్ వారీగా ఫస్ట్, సెకండ్ , థర్డ్ బహుమతులు ఇవ్వడం జరుగుతుందని, స్టేట్ కాంపిటీషన్‌కు పంపించడం జరుగుతుందని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు.విద్యార్థులు నార్కోటిక్స్ డ్రగ్స్ కు దూరంగా ఉండాలని , వాటి వల్ల విద్యార్థుల జీవితాలు నాశనం అవుతాయన్నారు. మాదక ద్రవ్యా లకు విద్యార్థులు, యువకులు దూరంగా ఉండి తమ లక్ష్యంపై దృష్టి సారించాలన్నారు. నారాయణపేట జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు తగు చర్యలు తీసు కోవడం పాటు జిల్లాపరిధిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు,వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా ప్రజలు, యువత, పోలీసులకు సహకరించాలని తెలిపారు.

పరేడ్ పరిశీలన ..

స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో స్వతంత్ర దినోత్సవ పరేడ్ ప్రాక్టీస్‌ను ఎస్పీ యోగేష్ గౌతమ్ బుధ వారం పరిశీలించారు. పరేడ్ బాగా చేయా లని సిబ్బందికి పలు సూచనలు చేశారు. వేడుకలకు వచ్చే ప్రజలకు, జిల్లా అధి కారు లకు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగ కుండా ఏర్పాట్లు చేయాలని అధికా రులకు ఆదేశించారు.

స్వతంత్ర దినోత్సవ వేడుకల పరేడ్ పర్యవేక్షణ అధికారి అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్ ఆధ్వరంలో పరేడ్ కమా ండర్ గా జిల్లా రిజర్వు ఇన్స్పెక్టర్ ఆర్ఐ నరసి ంహ వ్యవహ రించ నున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ సీఐ రామ్ లాల్, జిల్లా ఆర్మడ్ రిజర్వు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ - ఊట్కూర్

మండల పరిధిలోని బిజ్వార్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ యువత శత్రువు అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్ వారీగా ఫస్ట్ సెకండ్ థర్డ్ విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరుగు తుందని అలాగే స్టేట్ కాంపిటీషన్ కు పంపించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. మాదక ద్రవ్యాలకు విద్యార్థులు యువకులు దూరంగా ఉండాలని తమ లక్ష్యంపై దృష్టి సారించాలని తెలిపారు. జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు తగు చర్యలు తీసుకోవడం పాటు జిల్లా పరిధిలో విస్తృతంగా అవగాహన ,వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం పోటీలు విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందన్నారు.





రైతుల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- భీమా కాలువకు సాగునీరు విడుదల



భీమా కాలువకు నీటిని విడుదల చేస్తున్న మంత్రి జూపల్లి

నవతెలంగాణ-పెబ్బేరు

రైతుల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి కృష్ణారావు అన్నారు. శ్రీరంగాపురం మండల కేంద్రంలోని రంగ సముద్రం నుంచి భీమా కాలువకు మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాగునీటి పారుదల శాఖ ఎస్ఈ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- ప్రతి రోజూ జ్వరం సర్వే నిర్వహించాలి
- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్
- పెబ్బేరు, తిపడంపల్లి పీహెచ్‌సీల తనిఖీ

నవతెలంగాణ-పెబ్బేరు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో ప్రతి రోజూ జ్వరం సర్వే నిర్వహించాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ వైద్య సిబ్బందికి సూచించారు. బుధవారం ఆయన పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, వైద్య కేంద్రం బిల్డింగ్‌ను పరిశీలించారు. అలాగే సీజనల్ వ్యాధుల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సమయ పాలన పాటిస్తూ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన చికిత్స అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట పల్లె దవాఖాన డాక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ అదిశేషు, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, స్టాఫ్ నర్సులు విజయలక్ష్మి, మహాలక్ష్మి, ఫార్మాసిస్ట్ కుమారి, డెటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



ఆత్మకూరులో రికార్డులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్



పెబ్బేరు పీహెచ్‌సీలో రికార్డులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

తిపడంపల్లి పీహెచ్‌సీ..

ఆత్మకూరు: మండల పరిధిలోని తిపడంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని రికార్డులు, బిల్డింగ్‌ను పరిశీలించారు అలాగే సీజనల్ వ్యాధుల గురించి అక్కడి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజూ జ్వరం సర్వే చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆయన వెంట డాక్టర్ నందకిషోర్, ఎంపీడీవో సుజాత, మండల పరిషత్ పంచాయతీ అధికారి శ్రీరామ్‌రెడ్డి, సురేష్‌కుమార్, విద్యాసాగర్, ఆరోగ్య పర్యవేక్షకుడు ఏ సురేందర్ గౌడ్, డేటా ఎంట్రీ ఆపరేటర్ సురేష్, ఫార్మాసిస్ట్ శీను, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వానికి ప్రజలకు వారది



నవతెలంగాణ -వీపనగండ్ల

నవతెలంగాణ దినపత్రిక ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తుంది. ప్రజా సమస్యలే కీలకంగా, సామాన్యుడి సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తుంది. నవతెలంగాణ యాజమాణ్యం, పాఠకులకు వార్షికోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.

-శ్రీనివాసరావు,
ఎంపీడీవో, వీపనగండ్ల

ప్రజా సమస్యలే ధ్యేయంగా..



నవతెలంగాణ -వీపనగండ్ల

నవతెలంగాణ దినపత్రిక ప్రజాసమస్యలే ధ్యేయంగా పనిచేస్తుంది. ప్రజా చైతన్యాన్ని పెంపొందించేలా నిష్పక్షపాతంగా వార్తలు వస్తాయి. సమస్యలపై కథనాలు రాస్తూ అధికారుల విధివిధానాలను గుర్తు చేయడంలో నవతెలంగాణ ముందుంటుంది

- దాకేశ్వర్ గౌడ్
మండల వ్యవసాయ అధికారి

నిర్భయంగా రాస్తుంది



నవతెలంగాణ -వీపనగండ్ల

నవతెలంగాణ దినపత్రిక నిజాలను నిర్భయంగా రాస్తుంది. రాగ ద్వేషాలకు అతీతంగా ప్రజల పక్షాన వార్తలు రాసే పత్రిక నవతెలంగాణ. రాష్ట్ర స్థాయిలో ప్రధాన పేజీలో ఎడిటోరియల్, వ్యాసాలు, శాస్త్రీయంగా వార్తలలో స్పష్టత ఉంటుంది.

- డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్ ,
ఎంపీ టీసీల ఫోరం సంఘం
జిల్లా మాజీ అధ్యక్షులు

నవతెలంగాణ

అధికారం, సంపద కేంద్రీకృతం కారాదు?..



మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి ఎనిమిది దశాబ్దాలకు చేరువవుతున్నాం. ప్రజాస్వామ్య పాలనలో నేడు అభివృద్ధి జరిగిందనే మాట ఏ మేరకు నిజమో.. ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదనేది కూడా అంతే వాస్తవం. మన తరువాత స్వాతంత్ర్యం తెచ్చుకున్న చిన్న దేశాలు అభివృద్ధిలో మనకంటే వేగంగా దూసుకు పోతున్నాయి. మన దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రధాన అంగాలైన 1.చట్టసభలు, 2.కార్య నిర్వాహక వర్గం, 3.న్యాయశాఖ, 4.మీడియా స్వేచ్ఛ. ఇవి నిరంతరం ప్రజా శ్రేయస్సునే కాంక్షించాల్సి ఉంది. అంతే కాదు రాజ్యాంగ బద్ధమైన పాలన అందించాల్సి ఉంది. ఆ మేరకు జరుగుతుందా అంటే? లేదు. మన దేశంలో అధికారం చేపట్టిన ప్రభుత్వాలు చేసే వ్యయంపై విశ్వసనీయత చాలా తక్కువగా ఉంటుంది. పౌరుల అభివృద్ధి(సేవ)లో భాగంగా అమలు చేసే పథకాలు క్షేత్రస్థాయిలో నిజమైన లబ్ధిదారులకు చేరని కారణంగా జాతి సంపద పక్కదారి పట్టడంతో ఇటు లబ్ధిదారులకు, అటు జాతి సంపదకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. దేశ సంపద కొద్ది మంది సంపన్నుల వద్ద కేంద్రీకృతమౌతుంది. మన దేశ ఆర్థిక కార్యకలాపాలలో, పరిపాలనలో పారదర్శకత, మానవీయత లేమి, హామీల అమలులో వైఫల్యాలు, విద్య వైద్య రంగాలను నిర్లక్ష్యం చేయడం, అవినీతి, బంధుప్రీతి పెరిగిపోతోంది. భారతదేశం ఒకవైపు వేగంగా అభివద్ధి చెందుతుందని చెప్తున్నా, ఇంకోవైపు నిరుద్యోగం, అవినీతి, ఆర్థిక అసమానతల సమస్య తీవ్రంగా వెంటాడుతోంది. ఆర్థికంగా అభివృద్ధి చెందిన జనాభా మెరుగైన జీవనం గడుపుతున్నారు.. మరో 50 శాతం ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణాల్లోని స్లమ్ ఏరియాల్లో నివసించే వారికి ప్రభుత్వాల సాయం అవసరం అవుతుంది. ఈ కారణం చూపుతూ దేశ రాజకీయాలు సంక్షేమ కార్యక్రమాల చుట్టూ తిరుగుతున్నాయి. ఏ పార్టీ ఎన్ని ఎక్కువ సంక్షేమ పథకాలు ప్రకటిస్తుందా! అని చూసే పరిస్థితి నెలకొని ఉంది. ఇది ఓటు బ్యాంకుగా మారడమే దురదృష్టకరం. ఇది రాజకీయ పార్టీలకు ఆయుధంగా మారింది. సరళీకరణ తర్వాత పెట్టుబడి సామర్థ్యం, విద్య ఉన్నవారిలో అభివృద్ధి పెరిగింది. అయితే వృద్ధిలో భాగస్వాములు కాలేకపోతున్న వారికి సరైన జీవితం ఇవ్వాలి. ఇది వారి పురోగతికి దేశ పురోగతికి ఉపయోగపడుతుంది. ఇది జరగాలంటే మంచి విద్య, ఆరోగ్యం లాంటి ప్రాథమిక సేవలు సక్రమంగా అందేలా చూడవలసి ఉంది. మరోవైపు సంక్షేమ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం నాణ్యమైన ఉద్యోగాలు కల్పించ లేకపోవడం జరుగుతుంది. విద్య, వైద్యం, పౌష్టికాహార లోపం, ప్రజా భద్రత, న్యాయం, సామాజిక రక్షణ, ఉద్యోగుల నైపుణ్యం లాంటి అనేక సమస్యలు ఎదుర్కొంటుంది. మన దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో ప్రధానమైన విద్య వైద్యం, ప్రజా భద్రత సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. విద్యకు ఏటా జిడిపిలో సుమారు మూడు శాతం వరకు ఖర్చు చేస్తున్నాయి. ప్రథమ్ సర్వే లాంటివి రెండు దశాబ్దాలుగా చెప్తున్నది ఏమిటంటే? గ్రామీణ ప్రాంతాల్లో ఐదో తరగతి పూర్తి చేసిన వారిలో సగం మంది పిల్లలు రెండవ తరగతి పాఠ్యపుస్తకాలు చదవలేక పోతున్నారు. దీన్ని అధిగమించేలా ప్రాథమిక విద్య నుండి విశ్వవిద్యాలయ, వృత్తి విద్యల వరకు అన్ని స్థాయిల్లో నాణ్యత, నైపుణ్యాలను, సృజనాత్మకతను పెంచాల్సి ఉంది. ఉపాధ్యాయుల జీతాలు పెంచడం వల్ల విద్యార్థుల్లో లెర్నింగ్ స్కిల్ మెరుగుపడదు. టీచర్ల పనితీరు ఆధారంగా మూడు నుంచి ఐదు శాతం అదనపు చెల్లింపుల వల్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. ఎలాంటి షరతులు లేకుండా జీతాలు పెంచడం కంటే! ఇలా చేయడం చాలా మంచిది. అలాగే బాల్యం నుండే పౌష్టికాహార లోపంతో ఉండే పిల్లల సంఖ్య మరే దేశంతో పోల్చినా భారతదేశంలో ఎక్కువగానే ఉంది. మరోపక్క ప్రభుత్వ ఆసుపత్రిలో తగినంత మంది సిబ్బంది లేరు. సిబ్బంది తరుచు గైర్హాజరుతో 70 శాతం ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. దీంతో వారి అత్తెసరు సంపద ఆవిరైపోతుంది. నాణ్యమైన సౌకర్యాలతో విద్య వైద్యం ప్రభుత్వాలే ఉచితంగా అందరికీ అందించాలి. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే ఆర్థిక పురోభివృద్ధిలో పాలు పంచుకుంటారు. ప్రభుత్వ నిర్వహణ పరంగా పారదర్శకత, విశ్వసనీయత ప్రజా ప్రయోజనాలే సత్య నిష్టగా అన్ని స్థాయిలోనూ మార్పు జరగాలి. రాష్ట్రాలు, కేంద్రం ఈ విషయంలో ఉమ్మడి నిర్ణయాలతో ముందుకు సాగాలి. నాటి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో ప్రజాస్వామ్య విలువలను పునరుద్ధరిస్తూ ప్రజాశ్రేయస్సే ధ్యేయంగా పాలన సాగాలి. వారికి ప్రజలే రక్షణ కవచంగా నిలుస్తారు.

– మేకిరి దామోదర్,
సోషల్ ఎనలిస్ట్, ఫోన్:9573666650

ప్రజా సమస్యలను తీర్చిన ఘనత బీఆర్ఎస్‌దే



బాలానగర్ : గత ఐదు సంవత్సరాలలో బాలానగర్ మండల జెడ్పీటీసి జరుపుల కళ్యాణి మహబూగ్ నగర్ జిల్లా పరిషత్ నుండి ఏకంగా నిధులు తెచ్చి బాలానగర్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టినట్లు కళ్యాణి తెలిపారు.ప్రజలు అడిగిన సమస్యలను తక్షణమే తీర్చిన ఘనత బీఆర్ఎస్‌దేనని ప్రభుత్వం అందినని ఆమె పిలుపునిచ్చారు. బాలానగర్ మండల పరిధిలోని 37 గ్రామపంచాయతీలలో జిల్లా పరిషత్ నిధుల నుండి కోటి యాభై లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్లు ఆమె ఇంటర్వ్యూలో తెలిపారు. 42 లక్షల వ్యయంతో మురికి కాలువల పనులకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామాలలో అవసరం ఉన్నచోట 8 మోటర్లు బోర్లు అమర్చడం జరిగిం దని తెలిపారు. మాజీ జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో జిల్లా పరిషత్ నిధులతో గ్రామాలను అభివృద్ధి చేశానని తెలిపారు.

జిల్లా జడ్జిని కలిసిన న్యాయవాదులు



నవతెలంగాణ–అలంపూర్

జిల్లా జడ్జిని కలిసిన అలంపూర్ న్యాయవాదులు అలంపూర్ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు మలిపెద్ది సురేష్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా జడ్జి కుశ ను కలిశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు అలంపూర్ జూనియర్ సివిల్ కోర్టు నందు నిర్వహించనున్న స్వతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లిపెద్ది సురేష్ మాట్లాడుతూ అలంపూర్ బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు అయిన తర్వాత మొదటిసారిగా జిల్లా జడ్జి ని మర్యాద పూర్వకముగా కలిసినట్లు తెలిపారు. స్వతంత్ర దినోత్సవ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు నారాయణ రెడ్డి, శాంతి మల్లప్ప, ఈదుర్భాష లను, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు కొండారెడ్డి తదితరులకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు యాకోబు , ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, సహాయ కార్యదర్శి చిన్న కిషన్ రావు, ఇస్మాయిల్ తదితరులు ఉన్నారు.







ప్రజా కోణంలో వస్తాయి

- ఎస్పీ హరిప్రసాద్ రెడ్డి



నవతెలంగాణ- పెబ్బేరు

నవతెలంగాణ దిన పత్రికలో కథనాలు ప్రజా కోణంలో వస్తాయి. వాహనదారులకు రోడ్డు నిబంధనలపై పోలీసు చట్టాలపై ఇటీవల మంచి కథనాలను ప్రచురించింది. సామాన్య పేద ప్రజల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తారు. ప్రతి ఒక్కరూ పోలీసు చట్టాలను, రోడ్డు నిబంధనలను పాటించాలి ప్రమాదాలను నివారించాలి. ఈ సందర్భం గా నవతెలంగాణ యాజమాన్యం, సిబ్బం ది, పాఠకులకు పత్రిక వార్షికోత్సవం మరియు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

సామాజిక కోణంలో..

-టీఎస్‌యూటీఎఫ్

జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్



నవతెలంగాణ - పెబ్బేరు

డిజిటల్ యుగంలో సామజిక మాధ్యమాలు విస్తృత ప్రాచుర్యంలోకి వచ్చినా నేటికీ కచ్చితమైన విశ్వసనీయమైన సమాచారం పత్రికల ద్వారానే అందుతుందని టీఎస్ యూటీఎఫ్ వనపర్తి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సామాజిక, ఆర్థిక రాజకీయ, క్రీడా మరియు వైజ్ఞానిక సంబంధ కచ్చితమైన అనేక అంశాలను నవతెలంగాణ రోజూ ప్రజలకి అందిస్తుంది. వ్యాపార ధోరణి కన్నా సమాజ హితం కోరి అనేక వార్తలను నిష్పక్షపాతంగా అందిస్తున్న ఏకైక పత్రిక నవతెలంగాణ.

నిరంతరం జన సంక్షేమమే ధ్యేయంగా వార్తలు రాస్తూ ప్రజల మన్నలను అందుకుంటుంది ఈ సందర్భం గా నవతెలంగాణ యాజమాన్యం, సిబ్బంది, పాఠకులకు పత్రిక వార్షికోత్సవం మరియు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.







విద్యుత్ శాఖలో ఆర్టిజన్ కార్మికుల శ్రమ దోపిడీ..!

- ఏడేళ్లు దాటిన పదోన్నతులు రాలేదు
- చాలీ చాలని వేతనాలతో అవస్థలు పడుతున్న ఉద్యోగులు
- ఒకే సంస్థలో పనిచేసే సిబ్బందికి రెండు రకాల సర్వీస్ రూల్స్
- కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా న్యాయం జరిగేనా..?
- ఆశగా ఎదురు చూస్తున్న 20 వేల మంది ఆర్టిజన్లు





నవతెలంగాణ-కల్వకుర్తి

రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులు శ్రమ దోపిడీకి గురి అవుతున్నారు. చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తూ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ అప్పుల ఊబిలో ఉరుకుపోతున్నారు. 2016లో అప్పటి సీఎం కేసీఆర్ దాదాపు 23 వేల మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తున్నట్లు ప్రకటించారు. పలు సందర్భాలలో ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేసినట్లు కేసీఆర్‌తో పాటు మంత్రులు గొప్పగా చెప్పారు. అయితే వారికి పర్మినెంట్ ఫలాలు మాత్రం అందలేదు. దాదాపు 23 వేల మంది కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులకు ఆర్టిజన్‌గా నామకరణ చేసి వారికి స్టాండింగ్ ఆర్డర్స్ పేరుతో సపరేట్ రూల్స్ వర్తింపచేసి చేతులు దులుపుకున్నారు. దీంతో వారికి వేతనాలతో పాటు తదితర అంశాలను తీరని నష్టం జరిగింది. కార్మికులకు ఏపీఎస్ఈబీ రూల్స్ ప్రకారం వేతనాలు అందడం లేదు. ఒకే సంస్థలో ఒకే రకమైన విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి రెండు రకాల సర్వీస్ రూల్స్ రూపొందించి ఆర్టిజన్ కార్మికులను అప్పటి ప్రభుత్వం నిలువునా ముంచింది. మాజీ సీఎం కేసీఆర్ కార్మికులను నమ్మించి మోసం చేశారని అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

ఏడేళ్ల సర్వీస్ దాటిన ఇప్పటికే ప్రమోషన్లు రాలేదు..

విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సర్వీస్ ఏడేళ్లు దాటినప్పటికీ ఇప్పటివరకు ప్రమోషన్లు రాలేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్టాండింగ్ రూల్స్ ప్రకారం ఐదు సంవత్సరాలకు ప్రమోషన్లు రావాల్సి ఉన్నప్పటికీ సర్వీస్ ఏడు సంవత్సరాలు దాటినప్పటికీ ఇప్పటివరకు ప్రమోషన్లు రాలేదని ఆర్టిజన్ కార్మికులు తెలిపారు. ప్రస్తుతం విద్యుత్ శాఖలో ఉద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వడానికి ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయడంతో ఆర్టిజన్ ఉద్యోగుల పరిస్థితి ఏమిటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఆర్టిజన్ ఉద్యోగులకు సైతం ప్రమోషన్లు ఇస్తారా లేదా అనే సందిగ్ధత కార్మికులలో నెలకొన్నది. ఇప్పటికే పలు యూనియన్ల నాయకులు ట్రాన్స్‌కో సీఎండీని కలిసి ఆర్టిజన్ ఉద్యోగులకు సైతం ప్రమోషన్ ఇవ్వాలని, వారికి ఏపీఎస్సీబీ రూల్స్ వర్తింపజేయాలని తదితర డిమాండ్లతో వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. అధికారుల నుంచి ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత లేదని యూనియన్ నాయకులు తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా న్యాయం జరిగేనా..

అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ శాఖలో పనిచేసే కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తున్నట్లు ప్రకటించి మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనైన న్యాయం జరుగుతుందా అనే ఆశతో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 20వేల మంది ఆర్టిజన్ కార్మికులు ఎదురుచూస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబీ రూల్స్ వర్తింప చేస్తామని పలువురు నాయకులు బహిరంగ సభలలో ప్రకటించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబీ రూల్స్ వర్తింపజేసి ఆదుకోవాలని కార్మికుల కోరుతున్నారు.

ఒకే సంస్థలో రెండు రకాల సర్వీస్ రూల్స్..

విద్యుత్ సంస్థలలో ఒకే రకమైన విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, కార్మికులకు రెండు రకాల సర్వీస్ రూల్స్ ఏర్పాటు చేశారు. దీంతో విద్యుత్ శాఖలో కీలకంగా పనిచేస్తున్న కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారు. జేఎల్ఎం, లైన్మెన్, లైన్ ఇన్‌స్పెక్టర్‌తో పాటు వివిధ కేటగిరీలలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ వర్తింపచేసి విద్యుత్ సబ్ స్టేషన్లు, కట్టర్ తదితర కీలక శాఖలలో పనిచేస్తున్న కార్మికులకు స్టాండింగ్ ఆర్డర్ పేరుతో సపరేట్ రూల్స్ ఏర్పాటు చేయడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని ఆర్టిజన్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకే రకమైన పనులు చేసే మాకు రెండు రకాల సర్వీస్ రూల్స్ ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించి ఆర్టిజన్ కార్మికులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

ఆర్టిజన్ కార్మికుల శ్రమ దోపిడి..

విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను సంస్థల యాజమాన్యం శ్రమ దోపిడికి గురిచేస్తుంది. ముఖ్యంగా విద్యుత్ సబ్‌స్టేషన్లలో నలుగురు ఆర్టిజన్ ఉద్యోగులు విధులు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ కేవలం ముగ్గురు, ఇద్దరితో పని చేపిస్తూ శ్రమ దోపిడీకి గురి చేస్తుందని కార్మికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట జిల్లాలలో పలు సబ్ స్టేషన్లలో ముగ్గురు ఆర్టిజన్ ఉద్యోగులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో ప్రతి సబ్ స్టేషన్‌లో ఇద్దరు ఆర్టిజన్ ఉద్యోగులు మాత్రమే విధులు నిర్వహించడం వల్ల పనిభారం అధికమై కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సబ్ స్టేషన్ లో విధులు నిర్వహించే కార్మికులు 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండాల్సి ఉంది. నెలలో ఒక కార్మికుడు 15 రోజులపాటు 24 గంటల డ్యూటీ చేయడం వల్ల వారు పని ఒత్తిడితో ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రతి సబ్ స్టేషన్‌లో నలుగురు ఆర్టిజన్ ఉద్యోగులను నియమించాలని కార్మికుల కోరుతున్నారు..

పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్ల పరిశీలన



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్‌లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గురువారం జరగనున్న స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం పరిశీలించారు. సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలకు, మీడియాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సీట్ల కేటాయింపుతోపాటు వేడుకలను తిలకించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జెండా ఆవిష్కరణతోపాటు ముఖ్యఅతిథి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించే ఏర్పాట్లను పరిశీలించి, చర్చించారు. శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటుకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు సాయంత్రంలోగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు. 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవం, పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వేడుకలు, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవవం దనం స్వీకరించనున్న, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం గురువారం కలెక్టరేట్‌లో ఉదయం నుంచి వేడుకలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఉదయం 9.45గంటలకు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, ఆగమనం,9.50గంటలకు కలెక్టర్ ఆగమనం, అనంతరం 9.55గంటలకు జి.చిన్నారెడ్డి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు ముఖ్యఅతిథి ఆగమనం, ఈ కార్యక్రమానికి 10గంటలకు ముఖ్యఅతిథిచే జాతీయ పతాకావిష్కరణ, 10.05గంటలకు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరిస్తారని,10.15గంటలకు ముఖ్యఅతిథి సందేశం, 11.05గంటలకు శకటాల ప్రదర్శన, 11.20గంటలకు స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం, 11.25గంటలకు స్టాల్స్ సందర్శన, అనంతరం 11.40గంటలకు జిల్లా వ్యాప్తంగా ఆయా శాఖల్లో ప్రతిభ చూపిన అధికారులు, సిబ్బందికి అవార్డుల ప్రధానో త్సవం చేసిన తర్వాత 12.30 గంటలకు వందన సమర్పణ ఉంటుందన్నారు. పరేడ్ మైదానంలో అలాగే ప్రముఖులు, వీఐపీలు, స్వాతంత్ర్య సమరయోధులు, వారి కుటుంబాలు పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు.



సీసీ రోడ్డును నిర్మాణం పరిశీలన

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ పట్టణంలో 8వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణాన్ని వార్డ్ కౌన్సిలర్ బరిగెల శ్రీలక్ష్మీ వేణుగోపాల్ యాదవ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణాన్ని నాణ్యతగా చేపట్టాలన్నారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడవద్దని కాంట్రాక్టర్‌కు, అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ హేమలత, సైట్ ఇంజనీర్ మన్యం, ప్రవీణ్, కిరణ్, కాంట్రాక్టర్ మల్లయ్య, తాహెర్, దేవస్థానం అధ్యక్షులు, యాదవ సంఘం నాయకులు బద్దుల ఎల్లయ్య, బరిగెల బాలయ్య, దాసరి పిచ్చయ్య, కొమ్మ వెంకటేశ్వర్లు, కొమ్మ నరసింహ, దాసరి కురుమయ్య, ఘనమోని పరశురాముడు, బరిగెల లక్ష్మయ్య, బద్దుల బసవలింగం, కె.నాగరాజు పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శీనివాసులు



నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత 13 సంవత్సరాలుగా పనిచేస్తున్న 1654 మంది గెస్ట్ లెక్చరర్ల సమస్యలు పరిష్కరించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని బుధవారం సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్‌లో శాంతియుతంగా నిర్వహిస్తున్న దీక్షలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం గెస్ట్ లెక్చరర్‌లను విస్మరించిందన్నారు. వారి న్యాయమైన సమస్యలను ప్రస్తుత ప్రజా ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ కళాశాల బలోపితం కోసం అహర్నిశలుగా గెస్ట్ లెక్చరర్లు శ్రమిస్తున్నారన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం గెస్ట్ లెక్చరులకు రెన్యువల్ ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఇప్పటికైనా వారి న్యాయబద్ధమైన సమస్యలు పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చదువు చెప్పే సారులే రోడ్డు పాలు అయితే విద్య వ్యవస్థ ఏమవుతుందో అధికారులకు తెలియదా, తీరు ఉన్నదని తక్షణమే న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించి పేద పిల్లలకు విద్యను అందించే దిశగా ప్రభుత్వం స్పందించాలన్నారు. లేనియెడల వీరు చేస్తున్న న్యాయ పోరాటానికి వెన్నంట ఉండి ప్రజా ఉద్యమాన్ని చేపడతామని, విస్తృతంగా ప్రజా పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి కందికొండ గీత, సీపీఐ(ఎం) నాగర్‌కర్నూల్ మండల కార్యదర్శి అశోక్, యూనియన్ రాష్ట్ర నాయకులు సదానందం గౌడ్, అధ్యక్ష, కార్యదర్శులు కావాలి కృష్ణ, రవీందర్ రెడ్డి, రామారావు భీమేష్, బాలరాజ్, కుర్మయ్య స్వర్ణలత, శివలీల, బాలకృష్ణ, సజాద్, శ్రీను, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి ఆర్థిక సహాయం

కల్వకుర్తి టౌన్ : మండలంలోని తుర్కలపల్లి గ్రామానికి చెందిన చిన్నారి చిటికెల అక్షిత వైద్యం కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ రూ.15వేల ఆర్థిక సహాయం అందజేశారు. నాలుగేళ్ల చిన్నారి అక్షిత పుట్టుకతో మూగ కావడంతో ఆమెను వైద్యం కోసం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఉప్పల వెంకటేష్ అనుచరుల ద్వారా బుధవారం అక్షిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేశారు. ఆమెకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అవసరమైతే మరింత ఆర్థిక సహాయం చేస్తానని ఉప్పల వెంకటేష్ హామీ ఇచ్చినట్లు వారి అనుచరులు తెలిపారు. కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు కృతజ్ఞ తలు తెలిపారు.



మెరుగైన వైద్య సేవలు అందించాలి

• అదనపు కలెక్టర్ సీతారామారావు

నవతెలంగాణ-అచ్చంపేట

పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని అదనపు కలెక్టర్ కె.సీతారామారావు అన్నారు. బుధవా రం అచ్చంపేట ప్రభుత్వాస్పత్రి, ఉప్పునుంతల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడుతూ వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు వైద్య సిబ్బంది అందు బాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆస్పత్రి లోనే కాన్పులు జరిగేలా ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు చర్యలు తీసుకోవాలన్నారు. అనం తరం ఆస్పత్రికి అవసరం అయ్యే మందులు, తదితర వాటిపై చర్చించారు.



కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

• మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి



నవతెలంగాణ - తిమ్మాజిపేట

పార్టీ కోసం పని చేసే వారికీ బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. తిమ్మాజీపేట మండలంలోని బుద్ద సముద్రం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త నూకాం నాగరాజు గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాస్తూ మృతి చెందారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొందడంతో పార్టీ ప్రమాద బీమా పథకం కింద మంజూరైన రూ.2 లక్షల చెక్కును మాజీ ఎమ్మెల్యే శ్రీ మర్రి జనార్దన్ రెడ్డి బుధవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి పార్టీని పటిష్ట పర్చడంలో కార్యకర్తల పాత్ర క్రియాశీల కమైందన్నారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు ప్రమాద భీమా వర్తిస్తుందన్నారు. ప్రతి కార్యకర్తకు అండగా పార్టీ ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం కేసీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పని చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి నాయకులు వేణుగోపాల్ గౌడ్, స్వామి, నర్సిరెడ్డి ఇబ్రహీం పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను కలిసిన జిల్లా ఉప సంచాలకులు

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

నాగర్‌కర్నూల్ జిల్లా పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమైక్య ఉపసంచాలకులు ధనరాజ్ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆయన జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలను మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకుం టున్నారు. ఇందులో భాగంగానే కల్వకుర్తి ఎమ్మెల్యేలు కలిసి ఆయనకు విజయ డైరీకి సంబంధించిన ఉత్పత్తులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ జిల్లాలో పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు సకాలంలో పాల బిల్లులు చెల్లించాలని సూచించారు. గత కొంతకాలంగా బిల్లులు రావడంలేదని రైతులు ఆందోళన చెందుతున్నారని ఇకపై ఆ పరిస్థితి లేకుండా సకాలంలో బిల్లులు చెల్లించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

డీఏలను విడుదల చేసి పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలి : డీటీఎఫ్

నవతెలంగాణ-ఉప్పునుంతల

డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండల శాఖ ఆధ్వర్యంలో డీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులను కలిసి సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం జప్తిసదగోడు పాఠశాలల్లో సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు జక్క రామస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ఉద్దేశంతోనే అందులో భాగంగానే ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు జరిగాయి.కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు బీఏ.రత్న ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి జానకిరామ్, జిల్లా కౌన్సిలర్ శంకర్ రాథోడ్, లక్ష్మీనారాయణ, జ్యోతి, భార్గవి వెంకటయ్య పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యం

బీఆర్ఎస్ యువనేత అభిమన్యు రెడ్డి

నవతెలంగాణ-బాలానగర్

అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యం దోండ్లపల్లి మాజీ ఎంపీటీసీ టిఆర్ఎస్ పార్టీ యువ నేత అభిమన్యు రెడ్డి అన్నారు. నాటి నుండి నేటి వరకు బడుగు బలహీన వర్గాల వారి కుటుంబాలకు సేవ చేయడమే తమ లక్ష్యమని దోండ్లపల్లి మాజీ ఎంపీటీసీ అభిమన్యు రెడ్డి అన్నారు. కరోనా సమయంలో పేద ప్రజలకు ఆర్థిక సహాయం నిత్యవసర సరుకులు అందజేసినట్లు తెలిపారు. నిత్యావాసరుకులు అందని వారికి కలెక్టర్‌తో డబ్బులు దుస్తులు పంపియటం కూడా జరిగిందన్నారు. రాజాపూర్



మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మతి చెందిన కుటుంబాలకు దహన సంస్కరణ కోసం 5000 రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజలు పెళ్లి చేసుకుంటే ఆ మహిళ తల్లిదండ్రులకు పదివేల రూపాయలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. కొంతమంది యువకులకు ఉపాధి కల్పన కోసం సహాయ సహకారాలు ముందు చూపుతో ఆదుకునేందుకు ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. కొంతమంది పేద విద్యార్థులు పై చదువులకు వెళ్లకుండా ఉంటే వారికి ఆర్థిక సహాయం కూడా అందించడం జరుగుతుందని ఇది కేవలం మా నాయనమ్మ రేణుకా చౌదరి సహకారం మా అమ్మానాన్న సహకారం ఎంతో ఉందని ఆయన అన్నారు. రాజాపూర్ మండల కేంద్రంతో పాటు ఇతర మండలాల్లో కూడా అభిమన్యుడు యువసేన సహాయ సహకారాలు అందించడంలో ముందున్నామని అభిమన్యుడు యువసేన సభ్యులు తెలిపారు. రాజాపూర్ మండల కేంద్రంలోని కొన్ని గ్రామాలలో సిసి రోడ్లు ఫంక్షన్ హాల్లో మురికి కాలువలకు తన వంతు సహాయముగా అందజేసినట్లు సభ్యులు తెలిపారు. జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో ముందుకు సాగుతున్నట్లు అభిమన్యు రెడ్డి తెలిపారు. అందరి సహకారంతోనే ముందుకు నడుస్తున్నట్లు ఆయన బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నట్లు ప్రకటించారు.

యువతకు మత్తు పానీయాలకు దూరంగా ఉండాలి : ఎస్సై

నవతెలంగాణ - రాజాపూర్



యువతకు మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని ఎస్సై రవి నాయక్ అన్నారు. రాజాపూర్ మండల కేంద్రంలో రక్షక బట నిలయంలో నవ తెలంగాణతో ఎస్సై మాట్లాడుతూ రాజాపూర్ మండల పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా చార్జిషీట్ తీసుకున్నప్పటి నుండి ఇప్పటి వరకు ఆరు నెలల కాలవ్యవధి అయిందన్నారు. మండలంలో ఎక్కువగా ఇసుక మాఫియాపైన చాలా ఫిర్యాదులు వచ్చాయన్నారు. దాదాపుగా ఈ ఆరు నెలల కాలంలోనే 46 కన్నా పైచిలుకు కేసులు నమోదయ్యాయని తెలిపారు. ముఖ్యంగా యువతకు మత్తు పానీ యాలకు దూరంగా ఉండాలని కోరారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో చాలామంది మధ్య వయసులోనే ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో చాలామంది మందు తాగి మత్తులో చిన్న చిన్న విషయాలకు గొడవలు పడి పోలీస్ స్టేషన్ దాకా వస్తున్నాయన్నారు. మందు మానేయడం వల్ల రోజు వారు చేసే ఖర్చు తగ్గుతుందన్నారు. మీమీ సమయాన్ని తమ భవిష్యత్తు కోసం ఉపయోగించుకోవాలని కోరారు. శాంతి భద్రతల విషయంలో చాలా పకడ్బందీగా వ్యవహరిస్తానని తెలిపారు.

మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

- **డాక్టర్ హాసన్**

నవతెలంగాణ -పెంట్లవెల్లి



పేదలకు నాణ్యమైన వైద్యం అందించడం లక్ష్యంగా ముందుకు నడుస్తున్నానని దానికి అనుగుణంగా డాక్టర్‌కు సంబంధిత చదువు చదివి ఎంతోమందికి అనారోగ్య సమస్యలను దూరం చేస్తున్నానని పల్లె ప్రాంతాల్లో ఉండేటటువంటి ప్రజానారోగ్య సమస్యలను దూరం చేయాలనే ఉద్దేశంతోనే మండలంలో క్లినిక్ ఏర్పాటు చేశానని ప్రవేట్ ఎస్‌వీఎస్ ప్రజా క్లినిక్ వైద్యుడు హాసన్ తెలియజేశారు. ఇందులో భాగంగా ఆయన అనుభవాలను బుధవారం నవ తెలంగాణతో పంచుకున్నాడు.

2018లో కర్ణాటకలో తన డాక్టర్ చదువును పూర్తి చేశానని చిన్నప్పటి నుంచి ప్రజలకు తన వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతోనే ప్రజా ఆరోగ్యాన్ని కి ముఖ్య పాత్ర పోషించి డాక్టర్ చదువు చదివానని, జ్వరం, దగ్గు కాళ్ల నొప్పులు కిడ్నీ సంబంధిత వ్యాధులు బిపి షుగర్ గ్యాస్ మహిళలకు పీసీడీఓ సమస్యలకు సంబంధిం చిన వారు తన దగ్గరికి అధికంగా వస్తుంటా రని ఒక రోజుకు 35 నుండి 45 మంది తన దగ్గర చికిత్స పొందుతారని, వృద్ధులకు వికలాంగులకు ఎటువంటి ఫీజు తీసుకోకుం డా ఉచితంగా వైద్యం అందిస్తానని వారు తెలి యజేశారు. పెంట్లవెల్లి మండలం నుంచి కాకుండా చిన్నంబావి, వీపనగండ్ల మండలాల ప్రజలు కూడా తన దగ్గరికి వస్తుంటారని వారు తనపై ఎంతో విశ్వాసాన్ని ఉంచి ఇంత దూరం వస్తారని వారన్నారు.

వైద్యం కోసం వచ్చినటువంటి వారికి కూడా తగు సలహాలు సూచనలు ఇస్తూ సీజనల్ వ్యాధుల పట్ల, తమ పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచు కోవాలని అపరిశుభ్రతకు ఎటువంటి తావు ఇవ్వకూడదని ప్రజల అప్రమత్త పరుస్తానని ఆయన తెలియజేశారు.

పరిమళించిన మానవత్వం

నవతెలంగాణ - తిమ్మాజిపేట



సృష్టిలో మానవత్వాన్ని మించిన మతం లేదంటారు. అంతేకాదు మానవత్వం లేని ఏ మతం రాణించదు మతాలన్నీ మానవత్వాన్ని కలిగి ఉండాలని బోధిస్తాయి. మానవత్వం లేని వ్యక్తులకు స్వర్గం లభించదని నానుడి కూడా నిత్యం ఎవరి తప్పిదాల వల్లనైతేనేమి విధి వంచితులను చేరదీసి ఆశ్రయం కల్పించి ఆకలికి పట్టెడు అన్నం వేదనకు ఔషధం ఇస్తే చాలు ఇకనువ్వు ఈ సమాజంలో దయా స్వరూపడవే ఇందులో ఎలాంటి సందేహం లేదు మానవత్వం అంటే కరుణ ప్రేమ దయ అహింస ఇవే మానవత్వానికి పునాదులు దీనవస్థలో ఉన్న సాటి వ్యక్తులపై చూపే కనికరం మానవ ప్రేమే మానవ ఆదర్శం దీనినే భావించి ముందుకు సాగుతున్న మహా వ్యక్తులు ఈ సమాజంలో ఎందరో ఉన్నారు. వారిలో ఇప్పుడు తిమ్మాజిపేట మండలం మారేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరలపల్లి మనోహర్ అన్నమ్మ దంపతులు ఉండడం విశేషం బడుగు బలహీన వర్గాల, నిరు పేద ప్రజలకు అండగా నిలుస్తూ పేదల పెన్నిధిగా నిలుస్తున్నారు. గ్రామంలో ఎవరికి ఆపదైనా నేనున్నానని ముందుండి ఆదుకుంటున్నారు. గ్రామంలో బీదవారు పెళ్లి చేసుకునే ప్రతి ఆడపిల్ల పెళ్ళికి పుస్తే మెట్టెలు మేనమామగా ఉండి అందిస్తున్నారు. అలాగే గ్రామంలో ఉన్న పాఠశాలకు కంప్యూటర్లు పాఠశాలలో చదివే ప్రతి ఒక్కరికి హ్యాండ్ బ్యాగులు అందించారు. ఎవరు చనిపోయిన దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం చేసి అండగా నిలుస్తున్నారు. అలాగే గ్రామంలో నిరు పేదలకు నిత్యావసర సరుకులు బియ్యం పప్పు చింతపండు నూనె తదితర వస్తువులను ఉచితంగా అందజేస్తున్నారు. పేదలకు తనకు చేతనైనంత సహాయం చేస్తున్నానని ఈ సందర్భంగా నవ తెలంగాణ నాకు తెలిపారు. గ్రామస్తులు వీరిని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

నవతెలంగాణ

ప్రజల పక్షాన నిలుస్తుంది

- రైతు సంఘం
మండల నాయకుడు నాగిరెడ్డి

నవతెలంగాణ-వీపనగండ్ల

నవతెలంగాణ దినపత్రిక ప్రజల పక్షాన నిలుస్తుందని రైతు సంఘం మండల సీనియర్ నాయకులు నాగిరెడ్డి అన్నారు. ప్రజాశక్తి వారసత్వంగా స్వరాష్ట్రంలో నవతెలంగాణ పేరుతో వచ్చిన పత్రిక ప్రజల పక్షాన నిలుస్తూ నిరంతరం జన సంక్షేమమే ధ్యేయంగా వార్తలు రాస్తూ ప్రజల మన్నలను అందు కుంటుంది. దినదినాభివృద్ధి చెందుతూ నవతెలంగాణ ముందుకు సాగాలి

కష్టజీవుల పక్షాన నిలుస్తుంది

- సీపీఎం మండల
నాయకుడు మౌలాలి



నవతెలంగాణ
-వీపనగండ్ల

కష్టజీవుల పక్షాన నవతెలంగాణ దినపత్రిక నిలు స్తుందని సంగినేని పల్లి గ్రామ మాజీ సర్పంచ్, సీపీఎం మండల నాయకుడు మౌలాలి అన్నారు. సృజనాత్మకతతో ఇక అప్పుడు శీర్షికలతో కష్టజీవుల సమస్యలపై నిరంతరం రాజీలేని వార్తలు అందిస్తున్న నవతెలంగాణ దినపత్రిక సిబ్బంది, పాఠకులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

సమస్యల పరిష్కారానికి కృషి

-మున్సిపల్ కమిషనర్ నాగరాజు



నవతెలంగాణ -ఆత్మకూరు

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిరంతరం కృషి చేస్తున్న పత్రిక నవతెలంగాణ దినపత్రిక. వార్షికోత్సవం సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి, పాఠకులకు శుభాకాంక్షలు.

నూతన చట్టాలపై అవగాహన

-ఎస్సై నరేందర్



నవతెలంగాణ
-ఆత్మకూరు

ప్రజలకు ప్రస్తుతం వచ్చిన నూతన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పత్రిక నవతెలంగాణ అని ఎస్సై నరేందర్ అన్నారు. ఈ సందర్భంగా నవ తెలంగాణ దినపత్రిక సిబ్బందికి వార్షికోత్సవ, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

మన్ననలు పొందుతున్న పత్రిక



నవతెలంగాణ
-మదనాపురం

దినదినం అందరి చేత మన్ననలు పొందుతున్న నవతెలంగాణ దిన పత్రిక అని మదనాపురం మండల ప్రజలు కొనియాడారు. పత్రిక నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం అబినందనీయ మన్నారు. నవతెలంగాణ పత్రిక సిబ్బంది, పాఠకులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలకు ప్రభుత్వానికి వారధి



నవతెలంగాణ -ఆత్మకూరు

ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తెస్తూ నవతెలంగాణ పత్రిక ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్నది. పత్రిక యాజమాన్యం, సిబ్బందికి వార్షికోత్సవ, స్వాతంత్ర్యదినోత్స శుభాకాంక్షలు. - ఆర్.రాజు, తాసీల్దార్, ఆత్మకూరు

మాంటిస్సోరిలో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవ తెలంగాణ- అలంపూర్

అలంపూర్ మాంటిస్సోరి పాఠ శాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా బుధవారం పాఠశాల విద్యార్థులు భారత పట ప్రదర్శన నిర్వహించారు. వినూత్నంగా పాఠ శాల పీఈటీ శివనాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులు కార్యక్రమాన్ని రూపొందించారని, పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు పి.నాగలక్ష్మి అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ఇటువంటి ప్రదర్శనలు విద్యా ర్థులు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో చిన్నతనం నుం డే దేశభక్తి భావాలు పెంపొందుతాయని, దేశం పట్ల, దేశ ప్రజల పట్ల పరస్పరం ఒకరికి ఒకరు సహాయం చేసుకునే మన సత్వాలు ఏర్పడతా యని అన్నారు. పాఠశాల డైరెక్టర్ కె.ఎన్. వి.రవి ప్రకాశ్ కార్యక్రమాన్ని నిర్వహించిన పిఈటి బృందానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




జనస్వరంతో కదులుతున్న నవతెలంగాణ

- తహసీల్దార్ అబ్రహాం లింకన్



నవతెలంగాణ-మదనాపురం

అనుదినం జనస్వరంతో ముందుకు సాగుతున్న నవతెలంగాణ దినపత్రిక ఎల్లప్పుడూ ముందుండాలని తహసీల్దార్ అబ్రహాం లింకన్ ఆకాంక్షించారు. బుధవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తూ పరిష్కార మార్గంలో ప్రజల వారధిగా నిలుస్తుండటం ఎంతో అబినం దనీయమన్నారు. నిజాలను నిక్కచ్చిగా వెలువరిస్తున్న నవతెలంగాణ పట్ల అందరూ సానుకూలతను చూపుతున్నారని వెలువరిస్తు నవతెలంగాణ దినపత్రికకు వార్షికోత్సవ,ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.





నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
13
మహబూబ్‌నగర్
గురువారం | ఆగస్టు 15. 2024 | www.navatelangana.com

ఎంసెట్, నీట్ తరగతి గదులను పరిశీలన

నవ తెలంగాణ మహబూబ్ నగర్



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాల లో ఎమ్మెల్యే సొంత నిధులతో నిర్వహించే ఎంసెట్ నీట్ శిక్షణ తరగతి గదులను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. బుధవారం ఆయన ఆ రెండు కళాశాలలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కళాశాల ప్రిన్సిపాల్ భగవంతాచారి,నాయకులు వినోద్ కుమార్, సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, బుద్దారం సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు నవతెలంగాణ పుస్తక ప్రదర్శన శాల ప్రారంభం

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నవతెలంగాణ బుక్ హౌజ్ ఆధ్వర్యంలో నేడు వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ దగ్గర పుస్తక ప్రదర్శన శాలను స్తానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రారంభించనున్నారు. 15 ఆగస్టు సందర్భంగా జెండావిష్కరణ అనంతరం జరిగే పుస్తక ప్రారంభ కార్యక్రమానికి పట్టణంలోని పలు పార్టీల నాయకులు, మేధావులు, పుస్తక ప్రియులు, ఉద్యోగులు పఠనాసక్తి కల్గిన ప్రతి ఒకరు హాజరు కావాలని జనరల్ మేనేజర్ వాసు పిలుపు నిచ్చారు. ఈ పుస్తక ప్రధర్శన శాలలో మానవాసక్తి, సైన్స్, సామాజిక ఆర్థిక, వామపక్ష, భౌగోళిక, పిల్లలకు జిజ్ఞాసను పెంచేవి పుస్తకాలు, నవలలు, రాజ్యాంగం, సామాజిక రాజకీయ అంశాలతో పాటు అనేక అనుమానాలను నివృత్తి చేసే పుస్తకాలను ఇక్కడ లబిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలతో పాటు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్, సిఐటియు జిల్లా కార్యదర్శి, పుట్ట ఆంజనేయులు, బాల్‌రెడ్డి, తదితరులు పాల్గొననున్నారు.

పెద్ద ఆస్పత్రిని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



నవ తెలంగాణ మహబూబ్ నగర్

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, జ్వరం, డెంగ్యూ వంటి కేసులకు తక్షణ వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.బుధవారం ఆమె మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫీవర్ సర్వే సందర్భంగా నమోదైన జ్వర కేసులు, జూలైలో నమోదైన జ్వర,డెంగ్యూ,తదితర కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, ఐసీయూ, మెడికల్ ఓ పి తదితర వార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రి సూపరెంటిండెంట్ సంపత్ ద్వారా ఫీవర్, డెంగ్యూ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం ఆస్పత్రి సూపరింటెండెంట్ తో పాటు, విభాగాల అధిపతులతో ఆసుపత్రికి అవసరమైన మందులు,ఇతర మెడికల్ సామాగ్రి తదితర అంశాల పై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించే విషయంపై ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది దృష్టిసాదించాలని ఆమె అన్నారు. ఆసుపత్రి ఆర్ ఎం ఓ డాక్టర్ జరీనా తదితరులు ఉన్నారు.

విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

నియోజకవర్గం లో విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ట్రాన్స్ కో ఎస్ఇ పివి రమేష్ కు సూచించారు. బుధవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ట్రాన్స్ కో అధికారులతో ఆయన విద్యుత్ సమస్యలపై మాట్లాడారు. ప్రస్తుతం హన్వాడ మండలం లో అత్యవసరమైన చోట రైతులకు ట్రాన్స్ఫార్మర్ లు అందజేయాలన్నారు. అలాగే నూతనంగా నిర్మిస్తున్న సబ్ స్టేషన్లు పాలమూరు యూనివర్సిటీ, మెడికల్ కాలేజీ, మన్యంకొండ, భగీరథ కాలనీ, బుద్దారం , ఎనిమిది తాండా లలో పురోగతి గురించి ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. సబ్ స్టేషన్ స్థల కు కావల్సిన స్థలం సమస్యలు ఉన్న పాల మూరు యూనివర్సిటీ వద్ద స్థల సమస్యను వారు ఎమ్మెల్యే గారికి దృష్టికి తీసుకు వెళ్లారు.. సమస్య ఉన్న చోట మండల తహశీల్దార్ గారిని అడిగి కావాల్సిన స్థలం సేకరించే విధంగా ప్రయత్నం చేయాలని ఆయన ఎస్ఇ గారికి సూచించారు. త్వరగా ఈ సబ్ స్టేషన్ లు పూర్తి చేసుకొంటే నియోజ కవర్గం లో విద్యుత్ సమస్యలు అధిగమిస్తామని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ పి.వి.రమేష్, ఎడి(గ్రామీణ) మదిలేటి, డిఇ శివరాం, టి పిసిసి ప్రదాన కార్యదర్శి వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఫయాజ్, మల్లు నర్సింహ్మారెడ్డి, లక్ష్మణ్ యాదవ్, బుద్దారం సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 21. 22 బాలానగర్ బోనాలు



నవతెలంగాణ - బాలానగర్.

బాలానగర్ గ్రామ దేవతల పండుగ తేదీలను బుధవారం గ్రామ పెద్దలు .తిరుపతి, చక్రంరజక సంఘం అధ్యక్షులు రాములు ,కృష్ణయ్య ,నాయి బ్రాహ్మణ సోదరులు శ్రీనివాసులు ,బలరాం ,రాజాపురం వెంకటేష్ ,బలకిష్టమ్మ , పొల్దస్ లక్ష్మయ్య. రంగయ్య,భాస్కర్ గౌడ్ ,యాదయ్య తదితరులు నిర్ణయించారు. గ్రామ దేవతలకు శంతిపచేసి మనలందరిని మరియు మన గ్రామాన్ని చల్లగా చూడాలని వేడుకుందాం.

కేసీఆర్ ప్రగతి భవన్ సర్కార్ గడీలకే పరిమితం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అధికారుల బృందం విదేశీ పర్యటనతో తెలంగాణ పట్ల పెట్టుబడుదారులలో విశ్వాసం కలిగిందని మహబూబ్ నగర్ శాసనసభ్యులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి మంత్రులతో కలిసి అమెరికా పర్యటన వెళ్లిన ఎమ్మెల్యే రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులపై విశ్వాసం వ్యక్తం చేశారు.తెలంగాణ ఏర్పడి 10 ఏళ్ల తరవాత నేరుగా ముఖ్యమంత్రియే పెట్టుబడుల సేకరణ కోసం వెళ్ళడం తొలి సారి తొలిసారి అని గుర్తు చేశారు.గతంలో కేటీఆర్ విదేశాలకు పెట్టుబడుల పేరుతో విదేశాలకు వెళ్ళడం తూ తూ మంత్రంగా ఒకటో రెండో యం ఓ యులు చేసుకోవడం ఆ తరువాత గయాబ్ అయ్యే వారని మన వాళ్ళే చెబుతు న్నారని వారు అన్నారు. ముఖ్యంగా స్కిల్ డెవలప్మెంట్ యూనివర్శిటీ నీ ఏర్పాటు చేస్తూ అందులో పెట్టుబడుల కోసం ఒక ఇండస్ట్రియల్ నగరాన్ని సృష్టించ పోతున్నట్లు పెట్టుబడుదారులకు వివరించినట్లు వారు తెలిపారు. మూసి రివర్ డెవలప్మెంట్ కోసం సియోల్ నది, తెమ్స్ నదులను అధ్యయనం చేయడం జరిగిందన్నారు.తెలంగాణలో మానవ వనరులు పుష్కలంగా లభిస్తాయని, కాబట్టి విదేశాల కంపెనీలకు మానవ వనరుల సమకూర్పు తో బాటుగా,అన్ని వనరులు సమకూర్చామని భరోసా ఇచ్చినట్లు వారు తెలిపారు.మహబూబ్ నగర్ యువతకు స్కిల్ డెవలప్ మెంట్ ద్వారా రానున్న రోజుల్లో పుష్కలంగా ఉద్యోగా అవకాశాలు వచ్చే అవకాశం ఉందన్నారు..వచ్చే నాలుగున్నర సంవత్సరాలలో అద్భుత పాలన అభివృద్ధిని మీరు చూస్తారని వారు అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో పీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్ నరసింహారెడ్డి మీడియా సెల్ కన్వీనర్ బనహర్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణకు ప్రజల నిరాజనాలు

- ప్రజల హక్కులే పత్రిక ఎజెండా
- ప్రజాశక్తి వారసత్వాన్ని కాపాడుతున్న నవతెలంగాణ
- విలువలతో కూడిన జర్నలిజానికి ప్రజల అండదండలు
- 9 వార్శికోత్సవం సందర్బంగా నాయకులు, మేధావులు



తెలంగాణ రాష్ట్రం రాకముందు ప్రజాశక్తిగా వెలుగొన్నది. స్వరాష్ట్రంలో నవతెలంగాణ పత్రిక దినదినం ప్రవర్తమానం చెందుతోంది. ప్రజల ఆశీర్వాదాలే నవతెలంగాణకు నిరాజనాలు. ప్రజల సమస్యలు పరిష్కారంతో పాటు ఉద్యోగుల హక్కులను కాపాడటమే ప్రధాన ఎజెండాగా పనిచేస్తున్న నవతెలంగాణ పత్రిక విలువలతో కూడిన జర్నలిజానికి పెట్టింది పేరుగా వర్ధిల్లుతోంది.నవతెలంగాణ పత్రిక ఆవిర్భవించి 9 వవంతాల ఉత్సవాల సందర్బంగా పత్రికను అభినిందిస్తూ...మరింత ముందుకు సాగాలని ఆశీర్వచనాలు పలుకుతున్నారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్‌ప్రాంతీయప్రతినిధి

అక్షరాన్ని ఆయుధంగా మలిచిన పత్రిక నవతెలంగాణ



అక్షరమే ఆయుదంగా ప్రజా సమస్యలే ఎజెండాగా పని చేస్తుంది .నవతెలంగాణ 9వ వార్షి కోత్సవం సందర్బంగా అక్షర యోధు లకు నమసూ మాంజ లులు. జర్నలిజం లో ఒక వరవడి సృష్టి స్తున్న నవతెలంగాణ పత్రిక ప్రజల గొంతుకై పనిచేస్తుంది. పాలకులు ఎవరైనా సమస్య ఏదైనా ప్రజల పక్షనా నిలబడి పనిచేయడం నవ తెలంగాణ పత్రిక పని చేయడం దాని నైజం. వామ పక్ష భావజాలంతో ఈ దేశంలో సమసమాజ స్థాపనకోసం తన వంతు కృషి చేస్తున్న సందర్బంగా పాటక లోకానికి శుభాకాంక్షలు.

ఓబేదుల్లా కోత్వాల్,
మైనార్టీ కార్పోరేషన్ చైర్మెన్, తెలంగాణ

పత్రికలు మూల స్థంభాలు



పార్టీలు ఎవైనా వారి బావ జాలాన్ని పత్రికల ద్వారా ప్రజలకు తెలియ చేస్తారు. ముఖ్యంగా ఎన్నికలకు ముందు రాజకీయ పారీలయ జెండాలు, ఎజెండాలు తధితర అంశాలను ప్రజల ముందు ఉంచి చర్చకు అవకాశం ఇస్తారు.ఎలక్ట్రానిక్, డీజీటిల్, సోషల్ మీడియా ఎంత ఉన్నా... మాన్యువల్ పత్రికకు నేటికి ఆదరణ ఉంది. నవతెలంగాణ వంటి పత్రికలు సమాజికి అవసరం ఎంతైనా ఉంది.నవతెలంగాణ 9వ వార్షి కోత్సవం సందర్బంగా పాఠకులకు, పత్రిక సిబ్బందికి శు భాకాంక్షలు.

లోక్‌నాథ్‌రెడ్డి, మాజీ జడ్పీచైర్మెన్, వనపర్తి

ప్రజల పక్షాణ పనిచేస్తున్న పత్రిక నవతెలంగాణ



నేను చూసిన కాంచిన పత్రిక నవతెలంగాణ జర్నలిజంలో ఓ ఒరవడి సృష్టి స్తోంది. ముఖ్యంగా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కృషి చేయడం ఆహ్వానించ దగ్గ పరిణామం. 9 ఏళ్ల గా నేను నవతెలంగాణలో వస్తున్న వార్తలను గమని స్తున్నాను. పత్రికలో వార్తల పట్ల ఏనాడు రాజీప డలేదు.ముఖ్యంగా బడుగు బలహీనులు, మహిళలు, విద్యార్థుల సమస్యలే ఎజెండగా కృషి చేయడం అభినందనీయం.

బాదిమి శివకుమార్,
ప్రముఖ కళాకారులు, జడ్చర్ల


జర్నలిజంలో దృవతార నవతెలంగాణ



జర్నలిజంలో ఒక దృవతార లాంటిది నవతెలంగాణ. ముఖ్యంగా పేదల పట్ల పత్రిక సిబ్బందికి నిబ్బద్దత ఎనలేనిది. పత్రిక సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయం. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో సైతం పత్రిక ఆగకుండా పెద్ద పత్రిక స్థాయిలో నిర్విరామంగా నడిపారు. ఇంకా మును ముందు మరింత పట్టుదలతో పత్రిక ప్రజా సమస్యల పరిష్కారంలో ముందు వరసలో ఉండాలి. రాష్ట్రంలో ప్రజల కంటికి కనబడని అనేక సమస్యలు పత్రికల్లో వచ్చి పాలకుల కళ్ళ తెరిపించేలా కథనాలు రావాలి. అప్పుడే జర్నలిజం ప్రజల మన్ననలను పొందుతోంది.

జక్కా రఘునందన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు

నవతెలంగాణ నవశకానికి నాంది.



నవతెలంగాణ 9వ వార్షి కోత్సవం సందర్బంగా పాటకులకు సిబ్బందికి శు భాకాంక్షలు. ముఖ్యం గా సమాజంలో పేరుక పోతున్న సమస్యల పరి ష్కారం కోసం నవ తెలం గాణ వంటి పత్రికల అవసరం ఎంతైనా ఉంది. కార్మిక ,కర్షక,ఉద్యోగ, ఉపా ధ్యాయ, మహిళల రక్షణ వారి హక్కుల కోసం నిరంతరం పనిచేస్తోంది. ప్రజాశక్తి స్థానంలో నవతెలంగాణ వచ్చి స్వరాష్ట్రంలో సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుక రావడం ఆస్వాధిస్తున్నాం.

బీరం హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే,కొల్లాపూర్

పత్రికలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి



పత్రికులు ప్రజా సమస్యలు పరిష్కారం చేయడానికి ఉపయోగ పడే వేదికలుగా పనిచేయాలి. ముఖ్యంగా ప్రజలను చైతన్యం చేయడంలోనూ.. ఉపయోగ పడతాయి. పత్రికలు సమాజంలో నాల్గోస్థంబం వంటివి. ప్రజా స్వామ్యం ఫరిడవిల్లాలంటే పత్రికల ఆవిష్యకత అవసరం ఎంతైనా ఉంటుంది. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగహనను సైతం పత్రిలు కల్పిస్తాయి. ఉద్యోగుల హక్కులు బాధ్యతలను తెలియ చేస్తూ... కథనాలు వస్తాయి. అనేక సమస్యల పరిష్కార వేదికలుగా ఇవి కృషి చేయడం ఆహ్వానించ దగ్గర పరి ణామం.నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్బంగా హార్థిక శుభాకాంక్షలు.

డాక్టర్ గోవింద్ రాజులు, డీఈఓ నాగర్‌కర్నూల్ జిల్లా

నవతెలంగాణ వామపక్ష బావజాలానికి ప్రతీక



వామపక్ష బావజాలానికి నవతెలంగాణ పత్రిక ప్రతీక. ముఖ్యంగా ప్రజా ఉద్య మాలను మరింత తారా స్థాయికి చేరవేయడంతో ఈపత్రిక ముందు వరసలో ఉంటుంది. పురుషాదిక్య సమాజంలో స్త్రీ ఎలా అనిచి వేయ బడుతుందో మనకు తెలియ చేస్తోంది. బాల హక్కు లు, కార్మికులు,కర్షకులు, అనిచి వేయబడుతున్న వారి సమస్యలు వెలుగులోకి తెచ్చి బలహీనుల పక్షాన వార్తా కథనాలు అందజేసే పత్రిక నవతెలంగాణ. ఈ పత్రిక 9వ వార్షికోత్సవం సందర్బంగా ప్రత్యేకంగా శు భాకాంక్షలు.

కందికొండ గీత, ఐద్వా రాష్ట్ర నాయకులు తెలంగాణ

సమస్యలు వెలికి తీయడంలో ముందు వరసలో నవతెలంగాణ



సమాజంలోని సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కారం చేయడంలో నవతెలంగాణ పత్రిక ముందు వరసలో ఉంటుంది.78 ఏళ్ల స్వతంత్ర్య ఉత్సవాలను మనం జరుపుకొని సంతోషిస్తున్నాం. అయితే పేదలకు నేటికి స్వాత ంత్ర్య ఫలాలు అందకపోవడం దారుణం. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో ఒక వైపు దూసుకపోతూ...మరోవైపు పేదోడికి మౌళిక వసతులు కల్పించకపోవడం ఆందోళన కల్గించే విషయం. నేటికి ఇంకా 75 శాతమే అక్షరాస్యత ఉంది. నిరుద్యోగంలో మన దేశం 111వ స్థానంలో ఉంది. 131వ స్థానంలో ఉంది. ఇప్పటికైనా స్వతంత్ర్య ఫలాలు అందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలి. ఇటువంటి సమస్యల పరిష్కారం కోసం నవతెలంగాణ పత్రిక చేస్తున్న అభినందనీయం.

ఎండి జబ్బార్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, వనపర్తి

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

- స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం కింద మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ .శాంతకుమారి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తతో పాటు, రానున్న రెండు నెలలు సీజనల్ వ్యాధులను అరికట్టడంలో క్రమ పద్ధతిలో ముందుకు సాగాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతకుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. అన్ని రెసిడెన్షి యల్ పాఠశాలలు, హాస్టళ్లను జిల్లా సీనియర్ అధి కారులు సందర్శించాలని, సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులను అప్రమత్తం చేయాలని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ,ప్రజల్లో ఈ వ్యాధులపై అవగాహన తీసుకు రావాలని, వ్యాధులకు గురైన వారికి తక్షణ చికిత్స



అందించాలని, దోమల నివారణ చర్యలను చేపట్టాలని, ముఖ్యంగా వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకునే అంశంపై ఎక్కువ దృష్టి సారిం చాలని ఆదేశించారు. ఎక్కడైనా అనుమానిత కేసులు ఉన్నట్లయితే తక్షణమే పరీక్షలు నిర్వహించి చికిత్స అందించాలని ఆదేశించారు. దోమల నివా రణకు ప్రతి ఒక్కరు దోమతెరలు వాడడంతో పాటు, దోమల నివారణ చర్యలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజల ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన అంశంపై జిల్లా కలెక్టర్లు కూలంకషంగా సమీక్షించాలని, అదేవిధంగా రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టల్లలోని విద్యార్థులకు ఇచ్చే భోజనం, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాల్సిందిగా ఆదేశించారు. సీజనల్ వ్యాధులు, జ్వర కేసులకు సంబంధించి ప్రైవేటు ,ప్రభుత్వ ఆసుపత్రుల యాజమాన్యాలతో సమీక్షలు నిర్వహిం చాలని ,ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించే విషయంపై దృష్టి సారించాల్సిందిగా ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు, ప్రైవేటు ఆసుపత్రులను కోరాలని అన్నారు,ప్రభుత్వ ఆసుపత్రులను జిల్లా కలెక్టర్లు తనిఖీ చేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో పాటు, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు, డి.అర్.డి. ఓ నర్సిం హులు ,డి.ఎఫ్.ఓసత్యనారాయణ, డి.యం. హెచ్.ఓడా.పద్మ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, చత్రునాయక్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వ విధానాలను వెనక్కి కొడదాం

ఆల్ ట్రేడ్ యూనియన్ పిలుపు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కార్మిక వ్యతిరేక మోడీ బిజెపి ప్రభుత్వ విధానాలను వెనక్కి కొడదామని ఆల్ కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.బుధవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆల్ ట్రేడ్ యూనియన్ల సంయుక్త కిసాన్ మోర్చా జాయింట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్ ,సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని. ఎనిమిది గంటల పనిని 12, 14 గంటలకు పెంచి బిజెపి పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తుందని. కార్మికులకు కనీస వేతనాలు అమలు పరచకుండా, రోజుకు 178 రూపాయలుగా నిర్ణయించడాన్ని తీవ్రంగా వారు ఖండించారు. దీన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా 14వ తేదీ రోజు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కార్మిక వర్గం నిరసనలు చేపట్టిందని తెలిపారు. ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు వి రాములు యాదవ్, సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్లు మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం సాధించుకున్న కార్మిక హక్కులను ,సంఘం పెట్టుకునే హక్కును, పోరాడే హక్కును, నేడు బిజెపి ప్రభుత్వం కాలరాసిందన్నారు. దీనికి వ్యతిరేకంగా ఆల్ ట్రేడ్ యూనియన్లు సంయుక్త కిసాన్ మోర్చా దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తుందని వారు తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్య ,లౌకిక రాజ్యాంగ హక్కులన్నిటిని బిజెపి క్రమంగా తొలగిస్తున్నదని. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యపరిచిందని. కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్లుగా తెచ్చిందని. 73 షెడ్యూల్ పరిశ్రమల సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని. కార్మికులందరికీ కనీస వేతనం 26,000 అమలుపరచాలన్నారు. నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ రద్దు చేయాలని, కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఉపసంహరించి ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని. పెట్రోలు డీజిల్ కిరోసిన్ వంట గ్యాస్ పై కేంద్ర ఎక్సైజ్ కాని తక్షణమే ఎత్తివేయాలని. ప్రజా పంపిణీ విస్తృతపరిచి 14 రకాల నిత్యావసర సరుకులను ప్రజలకు అందించాలని డిమాండ్ చేస్తూ గత వారం రోజుల నుంచి ఈ నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ఇందులో ఐఎన్టీయూసీ నాయకులు విజయబాబు, శ్రీనివాసులు సిఐటియు నాయకులు రాజ్కుమార్, చంద్రకాంత్ ,జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ వైఖరి మార్చుకోకపోతే ఉద్యమం ఉధృతం చేస్తాం : సీఐటీయూ

నవతెలంగాణ- జడ్చర్ల

మున్సిపల్ కమిషనర్ వైఖరి మార్చుకోకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ ,సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, జడ్చర్ల మండల కన్వీనర్ తెలుగు సత్తయ్య, సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేశ్ అన్నారు. బుధవారంనాటికి పది రోజుల పాటు మున్సిపల్ కార్మికుల స్థానిక సమస్యలు పరిష్కరించాలని దశలవారీగా పోరాటం లో భాగంగా రిలే దీక్షలు జరిగాయి . కమిషనర్ కమి షనర్ ఫోన్లో మాట్లాడిన నిర్లక్ష్యంగా సమాధానాలు ఇస్తు న్నాడని సమస్య పరిష్కారానికి ముందుకు రావడం లేదని నాయకులు తెలిపారు. స్థానిక



కమిషనర్ రాజయ్య సమస్యలను పక్కదారి పట్టిస్తు న్నారన్నారు. కార్మికుల పట్ల కక్షతో వ్యవహరి స్తున్నారని, తన పరిధిలోని సమస్యలు పరిష్కరిం చాలని కార్మికులు ఎన్నో మార్లు విన్నవించిన పెడచెవిన పెడుతూ సమస్యను తీవ్రం చేస్తున్నారని తెలిపారు. స్థానికంగా 2012 నుంచి 14 వరకు పిఎఫ్ డబ్బులు అకౌంట్ లో జమ చేయలేదన్నారు. అప్పటి నుంచి 22 మంది కార్మికులు చనిపోయారని దాని ద్వారా ఆయా కుటుంబాలకు న్యాయం జరగ లేదని వారు వాపోయారు.ఒక పూట పని ఎనిమిది గంటల పని అమలు చేయకుండా వేధింపు లకు పాల్పడుతున్నాడని, శానిటేషన్ ఇన్స్పెక్టర్ మహిళా కార్మికుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం వేధింపు లకు పాల్పడుతున్న శానిటరీ ఇన్స్పెక్టర్లు తక్షణం బదిలీ చేయాలని, కార్మికులను వేధిస్తున్న జవాన్లను మార్చాలని వారు డిమాండ్ చేశారు. లేని యెడల 16వ తారీకు కార్యాచరణ ప్రకటిస్తామని వారు తెలిపారు.రిలే దీక్షలో కృష్ణ, యాదమ్మ ,సాగర్, కేశవులు, మహేష్, చంద్రకళ ,అనురాధ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు మెడికల్ కిట్టులు సరఫరా చేయండి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ ,బీసీ, హాస్టల్ లకు మెడికల్ కిట్ సరఫరా చేయాలని చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆఫీసులో ఏవో కు వినతి పత్రం ఇచ్చారు. సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో వర్షాకాలం కారణంగ విద్యార్థులు తరచుగా రోగాల బారిన పడుతున్నారని తెలిపారు. రాత్రిపూట కడుపు నొప్పి వస్తే కనీసం హాస్టల్లో మందు గోలీలు లేవని, హాస్టల్ లో, జలుబు దగ్గు, జ్వరము, కడుపునొప్పి, వాంతులు, విరోచనాలు, వంటి వ్యాధులకు, మందు గోలీలు సరఫరా చేయాలని కోరారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులు సప్లై చేయడానికి ఆర్బిహెచ్ స్కీం వాళ్లను పంపించి చెకప్ చేయించి మందులు సరఫరా చేయాలని కోరారు. విద్యార్థులు, హాస్టల్స్ లో, అపరిశుభ్రత వల్ల,ఈగలు దోమల కార ణంగా, మలేరియా, డెంగ్యూ, రోగాలకు గురవుతున్నారని, అధికారులు వెంటనే స్పందించి, ఎస్సీ, ఎస్టీ ,బీసీ, హాస్టల్ విద్యార్థులను విద్యార్థు లను, ఆదు కోవాలని కోరారు. ఏవో మందుల కొరత ఉంది, వచ్చిన వెంటనే, పంపిస్తామని అన్నారు.జిల్లా మెడికల్ అండ్ హెల్త్ అధికారులను కలిసిన వారిలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుఎం.మాణిక్యం రాజు,ఎం,కురుమయ్య, జిల్లా నాయకులు మనోహర్ ఉన్నారు.

ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

డాక్టరేట్ అవార్డు పొందిన ఉపాధ్యాయిని పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ సన్మానించి, అభినందించారు. బుధవారం డీకే అరుణ నివాసంలో ఆదివారం న్యూఢిల్లీలో జరిగిన డాక్టర్ రేట్తో సత్కారంపొందిన ఉపాధ్యాయుడు డాక్టర్ ఎం ఎస్ విజయకుమార్ ను సన్మానించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆజాదీకా అమృత్ మహెూత్సవంలో భాగంగా హర్గర్ తిరంగా యొక్క ప్రాముఖ్యతను మరియు జాతీయ సమైక్యతను జాతీయత భావాలను విద్యార్థుల్లో పెంపొందింపజేయాలని అందుకు ఉపాధ్యాయ లోకం కృషి చేయాలని ఆమె ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. అందరికీ 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు డాక్టరేట్తో సత్కారం పొందిన విజయ కుమార్ జాతీయ భాష అభివృద్ధి హిందీకి, హిందీ సాహిత్య రంగానికి చేసిన సేవను ఆమె అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆర్కె బుడోకాన్ కరాటే మాస్టర్ కె.రవికుమార్ ఉపాధ్యాయు రాలు జి. అంజలిదేవి పాల్గొన్నారు.



యువజన కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం ప్రారంభం



నవతెలంగాణ-ఆత్మకూరు

మక్తల్ నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి నియామకం కోసం ఎన్నిక నిర్వహిం చున్న సందర్భంగా పోటీలో ఉన్న అభ్యర్థులు బుధ వారం ఆత్మకూరు పట్టణంలో ప్రచారం ప్రారం భించారు. ఈ సందర్భంగా మండల యువజన కాంగ్రెస్ అభ్యర్థిగా హరీష్ గౌడ్‌ను ఆశీర్వదించాలని, ఐవైసీ యాప్ నందు క్రమసంఖ్య 5 వద్ద మీ అమూ ల్యమైన ఓటు వేసి అభ్యర్థించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు తుంపల్లి మహేశ్వర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా, ఎన్ఎస్ యు ఐ నాయకులు జుబేర్, మండల కార్యదర్శి మొబైల్ ఖాజా, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ మల్లు రవి ఘన స్వాగతం

నవతెలంగాణ- వనపర్తి



తెలంగాణ రాష్ట్ర బిడ్డల కొలువుల కోసం, మన రాష్ట్రానికి పరిశ్రమల కోసం ఫ్యూచర్ స్టేట్ గా తెలంగాణ బ్రాండింగ్ కోసం అమెరికా, దక్షిణ కొరియాలో పది రోజుల పర్యటన ముగించుకుని బుధవారం రాష్ట్రానికి తిరిగి వచ్చినముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎయిర్‌పోర్టులో నాగం కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి బుధవారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పూల బొకే అందించి శాలువాతో సత్కరించారు. రాష్ట్రానికి భవిష్యత్తులో మరిన్ని నిధులను సేకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

అంకితభావంతో విద్యనభ్యసించాలి

- కలెక్టర్ ఆదర్శ్ సుంభి
- పీజీ, కస్తూర్బా గాంధీ విద్యాలయాల సందర్శన



విద్యార్థినులకు లెక్కలు బోధిస్తున్న కలెక్టర్ సురభి

నవతెలంగాణ-వనపర్తి

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని అంకిత భావంతో చదవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం చిట్యాల వద్ద ఉన్న పి.జి కళాశాలలో నిర్వహిస్తున్న జెఎన్‌టియు అనుబంధ ఇంజనీరింగ్ కళాశాలను, మర్రికుంటలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. ఇంజనీరింగ్ కళాశాల తరగతి గదులు, లైబ్రరీ, ఇతర సౌకర్యాలు పరిశీలించారు. ఇంజనీరింగ్ కళాశాల తరగతి గదుల నిర్మాణ పనులు, వసతి గృహ టెండర్ ఆగిపోవడానికి గల కారణాలను కళాశాల ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని, జిల్లా యంత్రాంగం తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. వసతులు ఎలా ఉన్నాయి? ఉపాధ్యాయులు సమయానికి వస్తున్నారా? భోజనం ఎలా ఉంటుంది మెనూ తెలుసా, గుడ్లు, మాసం ఎప్పుడెప్పుడు పెడతారు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇంటర్మీడియట్ ఎంపీసీ ద్వితీ య సంవత్సరం విద్యార్థులకు బోర్డు పై లెక్క వేసి పరిష్కరించాల్సిందిగా కోరారు. ఒక అమ్మాయి సమస్యను పరిష్కరించడంతో కలెక్టర్ అభినందించారు.అనంతరం కలెక్టర్ గణితంలో కొన్ని లెక్కలు సులువుగా ఎలా పరిష్కరించాలో బోధించారు. అనంతరం ఆహార సరకులు వాటి నాణ్యతను పరిశీలించారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.వి.ఎస్. రాజు, జిసిడి. ఈఓ శుభలక్ష్మి, కస్తూర్బా గాంధీ ఎస్ఓ. రోహిత, బి.సి.సంక్షేమ శాఖ అధికారి సుబ్బా రెడ్డి, అధ్యాపకులు తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.



సరకులను పరిశీలిస్తున్న కలెక్టర్ సురభి

విద్యార్థులకు టై, బెల్టులు అందజేత



విద్యార్థులకు టై, బెల్టులు అందజేస్తున్న దాతలు

నవతెలంగాణ-పెబ్బేరు

మండలంలోని శాఖాపూర్ (వై) ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం తన తల్లి జక్కుల కిష్టమ్మ జ్ఞాపకార్థం జక్కుల వెంకటయ్య విద్యార్థులకు టై, బెల్టు, బ్యాడ్జ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ ఈ పాఠశాల చదువుకుంటున్న విద్యార్థులు భవిష్యత్తులో కలెక్టర్లు, డాక్టర్లు ,ఇంజనీర్లు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కే.విమల, ఉపాధ్యాయులు బి.నర్సింలు, శాఖాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శేఖర్ రెడ్డి, గ్రామ పెద్దలు గొల్ల దూలెన్న, పగడాల తిరుపతయ్య, ఎం.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..



సమావేశంలో మాట్లాడుతున్న చిన్నారెడ్డి

నవతెలంగాణ- వనపర్తి

పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ పి.మధుకర్ స్వామి డిసిపి ఆధ్వర్యంలో కడుకుంట్లలోని జెడ్ పిహెచ్ఎస్ విద్యార్థులకు అదే పాఠశాల లో పని చేస్తున్న ఉపాధ్యాయుడు గద్దె భాస్కర్ పరవస్తు క్రియేటివ్ పాండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ సమక్షంలో టై, బెల్ట్, బూట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా.జి.చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ రక్తదానం, జాబ్ మేళా లాంటి కార్యక్రమాలు నిర్వహించడమే కాక పాఠశాల స్థాయిలో స్వచ్ఛందంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల వ్యవస్థాపకులు పి.మధుకర్ స్వామి, గద్దె భాస్కర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా పారిశ్రామిక వేత్త డా. ఎస్ .మాసిరెడ్డి, ఈ కారక్రమ అధ్యక్షుడిగా ప్రధానోపాధ్యాయులు మద్దిలేటి, పెద్దగుడెం కాంప్లెక్స్ హేడ్మస్టార్ వరలక్ష్మి, డిసి ఈ బి కమిషనర్ కే గణేష్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ఇందిరమ్మ , కడుకుంట్ల మాజీ సర్పంచ్ బాలకృష్ణ, పెద్దగూడెం మాజీ సర్పంచ్ జానకి కోండన్న , పెద్దమందడి సత్యారెడ్డి, కిరణ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ- వనపర్తి

ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన 45 మందికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, పట్టణ అధ్యక్షులు చీర్ల విజయచందర్ కౌన్సిలర్స్ బి వెంక టేశ్వర్లు, నక్క రాములు, విభూతి నారాయణ, లక్ష్మీ రవి యాదవ్, భాష నాయక్, చీర్ల సత్యం, సత్యమ్మ శరవంద తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతతోనే సమస్యల పరిష్కారం

- 30 ఏళ్లుగా సేవ చేసి పరీక్ష రాయాలా..?
- ప్రభుత్వం మారడంతో కొత్త సమస్యలు
- ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి

నవతెలంగాణ -వనపర్తి

ఐక్యతతోనే సమస్యల సాధనకు పునాది ఏర్పడుతుందని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రం లోని యాదవ భవనంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బుచ్చమ్మ అధ్యక్షతన బుధవారం ఒకరోజు ఆశ వర్కర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జయలక్ష్మి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 33 సంవత్సరాలుగా, మైదాన ప్రాంతంలో గత 19 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారని తెలిపారు. ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగ్లు పొందారన్నారు. రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్లైన్ పనిచేయడం, బిపి, షుగర్, థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారన్నారు. ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందజేస్తున్నారన్నారు. తగిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తున్నారన్నారు. వీటితోపాటు గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు ఇతర ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారన్నారు. కరోనా కాలం లో వ్యాధిని నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారన్నారు. (డబ్ల్యూ హెచ్ఓ) ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని, ఆశా వర్కర్లకు అవార్డును కూడా ప్రకటించిందన్నారు. ఇన్ని పనులు నిర్వహిస్తూ, ఇంత సీనియారిటీ ఉన్న ఆశా వర్కర్లకు మళ్లీ కొత్తగా ఎగ్జామ్ నిర్వహించి కొత్తగా ఆశల జ్ఞాపకశక్తిని మళ్లీ నిరూపించుకోవాలని చెప్పడం ప్రభుత్వాలకు తగదని, ఇది సమంజసం కాదని హితవు పలికారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే నిర్ణ యం ముందుకు తెచ్చి అమలు చేయాలని చూసిం దన్నారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఆశలు పెద్ద ఎత్తున పోరాటాలు చేశారని, దీంతో ప్రభుత్వం వెనక్కి తగ్గి 2023 జూన్ 5న జరిగిన ఆశల టెలీ కాన్ఫరెన్స్ సమావేశంలో మాజీ హెల్త్ మినిస్టర్ హరీష్‌రావు ఆశల ఎగ్జామ్ రద్దు చేస్తున్నామని ప్రకటించారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆశలకు మళ్లీ కొత్త సమస్యలు తేవడం న్యాయం కాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆశల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు, ఎన్నికల అనంతరం ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశలకు ఇస్తున్న పారితోషకాలను 18 వేలకు పెంచి ఫిక్స్ వేతనంగా నిర్ణయించాలని కోరారు. గతంలో ఇచ్చినట్టు ఆశలకు ప్రతి నెలా రెండవ తేదీన పారితోషకలు చెల్లించాలని అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించిన ఆశలకు డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. టెన్త్, ఓపెన్ టెన్త్ ,ఇంటర్, ఓపెనింగ్ ఇంటర్, డిగ్రీ ,టెట్టు ,గ్రూపు ఒకటి, రెండు తదితర ఎగ్జామ్స్ సందర్భంగా ఆశలకు వేస్తున్న డ్యూటీలకు డబ్బులు చెల్లించాలని కోరారు. ఆశాలకు పని భారం తగ్గించాలని, అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు వనపర్తి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మండ్ల రాజు, పుట్ట ఆంజనేయులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి కే సునీత, నాయకులు భాగ్య, గిరిజ, చిట్టెమ్మ, అనసూయ జ్యోతి, శ్యామల, ఇందిరా, మంజుల, రాధా, వినీల తదితరులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న జయలక్ష్మి

సమావేశంలో పాల్గొన్న ఆశ కార్యకర్తలు

జ్వరాల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి:కలెక్టర్

నవతెలంగాణ- వనపర్తి

ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పారిశుధ్యంతో పాటు జ్వరాల సర్వే పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం సీజనల్ వ్యాధులు, ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం పై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాం కుమారి జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించగా జిల్లా కలెక్టర్, అదనపు కలక్టర్, విద్యా, వైద్య, సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు. సమీక్ష అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జ్వరాలతో వస్తున్న రోగుల అవాసాలతో పాటు గ్రామం మొ త్తంగా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, జ్వరం రక్త పరీక్షలు నిర్వహించాలని కలక్టర్ పంచాయతీరాజ్, వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాల్లో పనిచేసే కార్మికులకు రక్త పరీక్షలు నిర్వహించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి లక్షణాలతో విధులకు వెళితే విద్యార్థులు అందరికీ జ్వరాలు సంక్రమించే ప్రమాదం ఉందన్నారు. అన్ని పాఠశాలల్లో విద్యార్థులు తినే ముందు చేతులు శుభ్రంగా కడుక్కొనే విధంగా చూడాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో కానీ, ప్రైవేట్ ఆసుపత్రిలో కానీ డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, టైఫాయిడ్ కేసులు గుర్తిస్తే వెంటనే సంబంధిత రోగి చిరు నామా తెలుసుకొని పరిసర ప్రాంతాల్లో జ్వర సర్వే నిర్వహించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ప్రతి గురువారం గురుకుల పాఠశాలలు, వసతి గృహాలను విధిగా సందర్శించాలని సూచించారు. పరిసరాల పరి శుభ్రతతో పాటు ఆహార సామాగ్రిని పరిశీ లించాలని, నాణ్యత పరిశీలించాలన్నారు. ఆహార సామాగ్రి నాణ్యత లేనివి గాని ఎక్సపయిరి తేది అయిపోయినవి ఉంటే వెంటనే తిరిగి పంపించాలని ఆదేశించారు. దోమలు ప్రబలకుండా డ్రై డే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలన్నారు. కేసుల వివరాలు తెలుసుకొని చర్యలు తీసుకునేందుకు పంచాయతీరాజ్, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ అధికారులతో ఒక వాట్సాప్ గ్రూప్ పెట్టాలని సూచించారు. అవసరమైన చోట హెల్త్ క్యాంపులు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య వేడుకలకు ముస్తాబైన ఐడీఓసీ

ముఖ్యఅతిథిగా రాష్ట్ర షెడ్యూల్ కులాల కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ చైర్మన్ ప్రీతం

నవతెలంగాణ-వనపర్తి

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు వనపర్తి జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయాన్ని అధికారులు అందంగా ముస్తాబు చేశా రు. ఈ వేడుకలకు రాష్ట్ర కేంద్రం నుంచి తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ చైర్మన్ ఎన్ ప్రీతం ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారు. ఉదయం 9.15 గంటలకు ఐడి ఒసి ప్రాంగణంలో ఎన్. ప్రీతం జాతీయ పతాకావిష్కరణ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా ఎస్పీ, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలు హాజరు కానున్నారని కలెక్టర్ కార్యాలయ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.







బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై దాడులను ఆపాలి

• పెబ్బేరులో బంద్ విజయవంతం

నవతెలంగాణ-పెబ్బేరు

బంగ్లాదేశ్లో జరుగుతున్న అల్లర్లలో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ పెబ్బేరులో బుధవారం బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీలకతీతంగా జాతీయ జెండాను పట్టుకొని యువకులు, నాయకులు పట్టణంలో బందు పాటించాలని ముందస్తుగా పిలుపునిచ్చారు. ప్రజలు వ్యాపారులు సంపూర్ణంగా బందుకు మద్దతు పలికారు. దీంతో అన్ని వ్యాపార దుకాణాలు మూతపడ్డాయి. జాతీయ జెండా పట్టుకుని మోటార్ సైకిల్లపై యువకులు భారీ ర్యాలీ నిర్వహించారు. బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలని నినాదాలు చేశారు.

ఆత్మకూరులో..

ఆత్మకూర్: ఆత్మకూరు పట్టణం బుధవారం బంగ్లాదేశ్లో జరుగుతున్న హింసాత్మక సంఘటనలకు నిరసనగా హిందూ వాహిని చేపట్టిన బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఆత్మకూరు ము న్సిపల్ ఫ్లోర్ లీడర్ అశ్విని కుమార్ మాట్లాడుతూ.. మన పక్క దేశమైన బంగ్లాదేశ్‌లో అమాయక హిందు వులను ఊచ కోత కోయడం, హింసాత్మక సంఘ టనలు చోటు చేసుకోవడాన్ని అక్కడి ప్రభుత్వం చొరవ తీసుకొని నిలుపుదల చేయాలని కోరారు.ఈ వ్యాపార సంస్థలు వివిధ దుకాణదారులు బందుకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు.



వాహనాలను తనిఖీ చేసిన ఎస్పీ

నవ తెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా పరిధిలోని పోలీసు వాహనాల పనితీరు వాటి నిర్వహణను ఎస్పీ రావుల గిరిధర్, జిల్లా ఏఆర్‌హెడ్ క్వార్టర్‌లో బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వాహనల పనితీరు, నిర్వహణపై రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ లు ఎస్పీకి నివేదిక అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వనపర్తి జిల్లా పరిధిలోని పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని పోలీస్ వాహనాలు నిరంతరంగా వివిధ ప్రజాసేవలకు, ఎలాంటి ఆటంకం కలగకుండా సాఫీగా ప్రజా సేవలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. వాహనాల నిర్వహణ లోటుపాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సమగ్ర నివేదికను నెలవారీగా సమర్పించాలని మోటార్ వాహనాల అధికారికి కు తెలియజేశారు. వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంచి కండిషన్లో ఉంచుకోవాలని వాహన డ్రైవర్లకు ఆదేశించినారు. పోలీసు అధికారుల ఆధీనంలో ఉన్న వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సొంత వాహనంలా మంచి కండిషన్లో ఉంచి ఎప్పటికప్పుడు సర్వీసింగ్, ఇంజన్ ఆయిల్, టైర్ల నిర్వహణ ఉత్తమ ప్రమాణాలను పాటించుకుంటూ డ్రైవర్లకు నిర్వహణపై ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించాలని తెలియజేశారు. అదేవిధంగా ఎంటీ ఆఫీసులో డ్రైవర్ల విశ్రాంతి గదిలోని క్యారం బోర్డు డ్రైవర్లతో, అధికారులతో కాసేపు సరదాగా ఆడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు, ఆర్ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్ సెట్ వితరణ



పాఠశాలహెచ్ఎంకు మైక్‌సెట్ అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని జాతర మైదానం దగ్గర గల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు బుధవారం పూర్వ విద్యార్థులు మైక్ సెట్ అందజేశారు. ఈ సందర్భంగా 1981 -1982 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు మైక్ సెట్ ను ఇన్చార్జి హెచ్ఎం కృష్ణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి భాస్కర్ సింగ్, పూర్వ విద్యార్థులు టీ నాగరాజు, డి.అశోక్ కుమార్, ఎండి కుర్షీద్ అలీ , చాంద్ పాషా, అనంత కుమార్, రాములు గౌడ్, ఖాజా, మణి వర్ధన్‌రెడ్డి, శివకుమార్, జయవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు సంతోష్, విజయ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు నరసింహ

నవతెలంగాణ- వనపర్తి

రాష్ట్రంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని ఏఐటీ యూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ నరసింహ డిమాండ్ చేశారు. బుధవారం వనపర్తి జిల్లా ఆఫీసులో ఏఐటియుసి జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే శ్రీరామ్ అధ్యక్షతన నిర్వహించారు. నరసింహ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇతర రాష్ట్రాల్లో కాంట్రాక్టు ఉద్యోగులను పర్మనెంట్ చేస్తున్నారని తెలంగాణలోనూ అమలు చేయాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతన చట్టం ప్రకారం జీతాలు ఇవ్వడం లేదని, చట్టం ప్రకారం కనీస వేతనం ఇవ్వాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోర్టు తీర్పు చెప్పిన అమలు చేయకపోవడం సరికాదన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ కంపెనీల అనుకూల విధానాలను అనుసరించి కార్మిక లోకానికి అన్యాయం చేస్తున్నారన్నారు. దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి నిర్వీర్యం చేశారన్నారు. పారిశ్రామికవేత్తలకు, కార్పొరేట్ శక్తులకు లాభం చేకూరేలా రోజుకు 8 గంటలు ఉన్న పని దినాన్ని 12 గంటలకు పెంచారని విమర్శించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో 12 గంటల పని దినం అమలు చేస్తున్నారని, దేశవ్యాప్తంగా విస్తరించే ప్రమాదం ఉందన్నారు.

కార్మికుల అభివృద్ధి సంక్షేమం నరేంద్ర మోడీ ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. కార్మిక పోరాటాలను ఉధృతం చేయడం ద్వారా మోడీ మెడలు వంచాలన్నారు. ఏఐటీయూసీలో చెరి కార్మికులు హక్కులు సాధించుకోవాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షు లు భరత్, జిల్లా అధ్యక్షులుకే శ్రీరామ్, కార్యదర్శి మోష, ఉపాధ్యక్షుడు శ్రీహరి, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, రమేష్, రవీందర్, శ్యాంసుందర్, రఘు, కృష్ణవేణి, లక్ష్మమ్మ, ఆంజనేయులు, కృష్ణ, వరుణ్, ఎత్తంమహేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
గురువారం | ఆగస్టు 15, 2024 | www.navatelangana.com

ఎక్సైజ్ దాడులలో నాటు సారా లభ్యం



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి, వంగూర్ మండలాల లోని వివిధ గ్రామాలలో బుధవారం ఉదయం ఎక్సైజ్ శాఖ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. సీఐ వెంకట్ రెడ్డి తో పాటు డీటీఎఫ్ సీఐ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ముమ్మరంగా దాడులు నిర్వహించారు. కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామం నుంచి వెంకటాపూర్ గ్రామానికి 12 లీటర్ల నాటు సారా తరలిస్తుండగా పట్టుకున్నట్లు సీఐ తెలిపారు. నాటుసారా తరలిస్తున్న రాత్లా రాజు అనే వ్యక్తిని అరెస్టు చేసి ద్విచక్ర వాహనంతో పాటు నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అదేవిధంగా వంగూరు మండలంలోని దేవుని తండా, అన్నారం తండా, రంగాపూర్ గ్రామాలను తనిఖీలు నిర్వహించి నలభై లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. సారా తయారీదారులపై కేసు నమోదు చేసినట్టు చెప్పారు. గ్రామాలలో నాటుసారా కాచిన, అమ్మిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కడైనా నారసారా కాస్తున్నట్టు తెలిస్తే వెంటనే ఎక్సైజ్ శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ దారులలో సిబ్బంది రఘు, మాధవి, పరుశురాం, నార్య, తిరుపతిరెడ్డి, మహేష్ తదితరులు ఉన్నారు.

పోచమ్మ దేవాలయ నిర్మాణానికి విరాళం



నవతెలంగాణ-వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి పోచమ్మ గుడి నిర్మాణానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి గుడి నిర్మాణానికి తన వంతుగా రూ.20 వేల విరాళం గ్రామస్తులకు, దేవాలయ కమిటీ సభ్యులకు బుధవారం అందజేశారు. ఆలయ నిర్మాణం తనవంతు సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ దేవాలయ కమిటీ సభ్యులు ధ్యాప వెంకట్ రెడ్డి, కాయితి జయంత్ రెడ్డి, గంగాపురం యాదగిరి, నక్క మల్లికార్జున్, జక్కుల మల్లేష్ యాదవ్ ఉన్నారు.

పేద విద్యార్థులకు అండగా శ్రేష్ట ఫౌండేషన్

- చైర్మన్ శ్యాంపూరీ రవీందర్ రెడ్డి



నవతెలంగాణ-వెల్దండ

పేద విద్యార్థులకు శ్రేష్ట ఫౌండేషన్ అండగా ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాలు ఉంటాయని చైర్మన్ శ్యాం పూరీ రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాచూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో 1 చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శ్రేష్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో షఉలను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పేద వర్గాలకు చేయూతనందించడానికి శ్రేష్ట ఫౌండేషన్ స్థాపించామని అన్నారు. విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ జంగయ్య, గ్రామస్తులు రాధాకిషన్ గౌడ్, తాజుద్దీన్, గోకమళ్ళ రాజు, గంగదారి రమేష్, ఉమ్మర్ పాషా, దుబ్బరాజు, బాబు, వెంకోబ తదితరులు పాల్గొన్నారు.

చెరువులో మృతి చెందిన మహిళను గుర్తించిన కుటుంబ సభ్యులు

నవతెలంగాణ-తిమ్మాజిపేట

మండల పరిధిలోని నేరెళ్లపెల్లి గ్రామంలో గల నడుపులేమ్మ చెరువులో మంగళవారం మృతి చెందిన మహిళను బుధవారం మృతురాలి కుటుంబ సభ్యులు గుర్తించినట్లు ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన తంగేళ్ల నరసింహారెడ్డి తన తల్లి చెరువులో పడి మృతి చెందిన విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకొని ఆస్పత్రికి వెళ్లి పరిశీలించగా తన తల్లి లక్ష్మమ్మని గుర్తించాడు. తన తల్లికి అనారోగ్యం కారణంగా కొన్ని రోజులుగా బాధపడుతుందని మనస్తాపానికి గురై చెరువులో పడి మృతి చెందినట్లు మృతురాలి కుమారుడు తెలిపారని పోలీసులు తెలిపారు.

కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో.. విద్యార్థులకు ప్రోత్సాహకం అందజేత



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామ కెనరా బ్యాంక్ వారి ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో చదువులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు హర్షిత, అలేఖ్య, విశిష్ట, అక్షయ, దివ్య, మనస్విలకు ప్రోత్సాహక నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా 5, 6, 7వ తరగతి విద్యార్థులకు రూ.3వేల నగదు, 8, 9, 10వ తరగతి విద్యార్థులకు రూ.5వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ రంజిత్ కుమార్, విక్రమ్, ఇన్చార్జ్ ఎంఈఓ చంద్రుడు, రాజేష్, రాజు, కొండల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

భవన నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ-వెల్దండ

వెల్దండ ఉమ్మడి మండల పరిధిలోని చంద్రాయన్‌పల్లి గ్రామంలో బుధవారం ముదిరాజ్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు బాలాజీ సింగ్, కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కాయితీ ఆశాదీప్ రెడ్డిలు గ్రామస్తులతో కలిసి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ ముదిరాజ్ కులస్తులు వీరికి భాజా భజంత్రిలతో ఘన స్వాగతం పలికి గ్రామంలోని పురవీధుల మీద ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. భవన నిర్మాణానికి కాయితి ఆశాదీపరెడ్డి రూ.1.50లక్షలతో సికులు, సిమెంట్ అందజేశారు. అలాగే బాలాజీ సింగ్ రూ. 1 లక్ష అందజేశారు. ముందు ముందు భవన నిర్మాణానికి మా వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ముదిరాజ్ కమిటీ ఆధ్వర్యంలో వీరిని శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వెంకటయ్య మాజీ ఎంపీపీ సాంబయ్య గౌడ్, మాజి సర్పంచ్ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్లు శంకర్, సీనయ్య, నాగేష్, బాల లక్ష్మయ్య, శ్రీను, మాణిక్యం, మాజీ ఉపసర్పంచ్ పర్వతాలు, చరణ్ పాల్గొన్నారు.

ప్రోటోకాల్ ఉల్లంఘనతో కాంగ్రెస్ దిగజారుడు రాజకీయం

- బీఆర్ఎస్ నాయకులు చల్ల మధుసూదన్ రెడ్డి



నవతెలంగాణ-వెల్దండ

తెలంగాణ ఉద్యమ నాయకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ పేరుని మెదక్ జిల్లా స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఆహ్వాన పత్రికలో ఎంపీలు, ఎమ్మెల్సీల పేర్ల తర్వాత కేసీఆర్ పేరును చేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని బీ ఆర్ ఎస్ నాయకులు చల్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం వెల్దండ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రోటోకాల్‌ను ఉల్లంఘిస్తూ కాంగ్రెస్ పార్టీ వింత చేష్టలు, విపరీత బుద్ధిని ప్రదర్శించడం తగదన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని సమయం వచ్చినప్పుడు తగురీతిలో జవాబు చెబుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పోలే అశోక్ , జోగు రవికుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

- కలెక్టర్ బాదావత్ సంతోష్
- ఆస్పత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



నవతెలంగాణ-కందనూలు

ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం పౌష్టికాహారం అందించాలని, వంట గదుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ వంట నిర్వాహకులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మైనార్టీ గురుకుల పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మైనార్టీ గురుకుల పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని వంటగది పరిసరాలను, కూరగాయలు, నిత్యవసర సరుకులు, నిల్వ ఉన్న బియ్యం నాణ్యతలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. బియ్యంలో పురుగులు ఉంటే ఎలా శుభ్రం చేస్తారని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న భోజనం పట్ల నిర్లక్ష్యం చేయరాదని నిర్వాహకులకు సూచించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని మధ్యాహ్న భోజనాన్ని ఉపాధ్యాయులు పరిశీలించి విద్యార్థులకు అందించాలని సూచించారు.పాఠశాలలో ఉన్న బియ్యం నిల్వలను కలెక్టర్ పరిశీలించారు.బియ్యాన్ని పూర్తిగా పరిశీలించి వండుతున్నారా అని వంట ఏజెన్సీ నిర్వాహకులతో అడిగి తెలుసుకున్నారు. ఒకవేళ సరఫరా చేసిన బియ్యంలో పురుగులు ఉంటే ఉన్న బియ్యాన్ని వెనక్కి పంపి వెంటనే కొత్త బియ్యాన్ని తెప్పించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. వసతులు ఎలా ఉన్నాయన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయులు ఉన్నారా? భోజనం ఎలా ఉంటుంది మెనూ తెలుసా మీకు, గుడ్లు, మాసం ఎప్పుడెప్పుడు పెడతారు తదితర విషయాలను విద్యార్థుల వద్ద కూపి లాగారు. వసతులు బాగున్నాయి, భోజనం సైతం బాగుంది అని విద్యార్థులు సమాధానం చెప్పారు. పదో తరగతిలో పదికి పది మార్కులు సాధించాలనే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు. అనంతరం నాగర్‌కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, పాలెం ఆస్పత్రిని కలెక్టర్ పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. డెంగు మలేరియా వంటి రోగాలతో వచ్చే ప్రజలకు ఎలాంటి వైద్యం అందిస్తున్నారు. ఆస్పత్రిలో పూర్తిస్థాయి మందులు అందుబాటులో ఉన్నాయా అని కలెక్టర్ వైద్యులతో ఆరా తీశారు. ఆస్పత్రిలోని అన్ని విభాగాలను మందుల నిలువ గది, రోగుల ఇన్ పేషంట్ వార్డు, ఆపరేషన్ థియేటర్, ల్యాబ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. ఆస్పత్రి ఆవరణ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని వైద్యాధికారికి సూచించారు.



ఆరోగ్య కేంద్రంలో కాన్పులు ఎక్కువగా జరిగేటట్లు చూడాలని, వర్షాకాలం సీజనల్ వ్యాధులు అధికంగా వ్యాపించేకాలం కాబట్టి వైద్యులు వైద్య సిబ్బంది ఎప్పుడూ అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రజలు రోగాల బారిన పడకుండా ముందస్తుగా వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.ప్రభుత్వాసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

గృహ కార్మికులకు గుర్తింపు..?

- భద్రత లేని బతుకులు
- యజమానుల నుంచి నిత్యం వేధింపులు
- జీవో 60 ప్రకారం అందని వేతనాలు
- మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాల్లో అధికంగా గృహ కార్మికులు
- 78వ స్వతంత్ర్యం దినోత్సవాలు జరుపుంటున్నా.. మారని బతుకులు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

సమాజంలో సంఘటిత రంగంలో కంటే పనిచేస్తున్న కార్మికులే అధికంగా ఉన్నారు. ప్రధానంగా గుర్తింపు లేని వారు అంటే ఇండ్లలో పనిచేసే కార్మికులే. ఇంట్లో ఉన్న దంపతులు ఇద్దరు ఉద్యోగం, ఇతర వృత్తుల్లో పనిచేసి అలసిపోయి ఇంటి పని చేయలేకపోతుంటారు. అలాంటివారు డొమెస్టిక్ వర్కర్లను పెట్టుకోవడం సర్వసాధారణం. వీరు ఇండ్లలో వంట చేయడం, దుస్తువులు ఉతకడం, తదితర పనులు చేస్తుంటారు. ఈ రంగంలో అత్యధికులు బడుగు బలహీన వర్గాలకు చెందిన చెందినవారే. పని చేస్తున్న వీరు అనేక అవమానాలు ఎదుర్కొంటున్నారు. లైంగిక వేదంతో పాటు గడుపుతున్నారు. ఒకరి ఇంట్లో రోజుకు గంట నుండి ఐదు గంటల చొప్పున పని చేస్తుంటారు. విశ్రాంతి, సెలవు దినాలు ఇతర సౌకర్యాలు హక్కులు పొందలేని స్థితిలో ఉన్నారు. డొమెస్టిక్ డొమెస్టిక్ వర్కర్స్ ఫోరం ఆల్ ఇండియా డీడబ్ల్యూఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లో పనిచేస్తున్న కార్మికులకు అవగాహన కల్పించింది కల్పిస్తోంది. వ్యక్తిగతంగా లబ్ది పొందలేని వారంతా సంఘంగా ఏర్పడి సాధించగలమని మనోధైర్యాన్ని వారిలో నింపేందుకు డిడబ్ల్యూఎఫ్ఐ కృషి చేస్తుంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా చూసుకుంటే మహబూబ్‌నగర్, వనపర్తి పట్టణాల్లో డొమెస్టిక్ వర్కర్స్ అధికంగా



ఉన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలో దాదాపు 2వేల మంది, వనపర్తి పట్టణంలో 1500 మంది ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. వీరికి డీడబ్ల్యూఎఫ్ఐ అవగాహన కల్పించి చైతన్యం చేస్తోంది. 12 ఏళ్ల నుంచి సర్వే చేసి కార్మికులను గుర్తించే పనిలో ఆ సంఘం ఉంది గ్రూపులు ఏర్పాటు చేసి సమయ సమావేశాలు నిర్వహిస్తోంది. ఒక్కరుగా కాకుండా సంఘంగా యజమాని వద్దకు వెళ్లి తాము చేస్తున్న పనికి వేతనం పెంచుకోవడానికి కృషి చేసి జయం సాధిస్తున్నారు. గతంలో నెలకు 300 రూపాయలు ఇస్తుంటే సంఘం నీడలో నేడు 500 నుండి 2500 వరకు వేదనాల్ని పొందుతున్నారు. కార్మిక శాఖ గుర్తింపు కార్డులు అందజేస్తే ఎక్కడ ఎంత మంది కార్మికులు పనిచేస్తున్నారని వివరాలు తెలుస్తాయని ప్రజా సంఘాల నాయకులు సీఐటీయూ నాయకులు తెలిపారు.

అమలు కాని జీవో 60 ..

ఇళ్లల్లో వంట చేయటం, బట్టలుతకడం, బాసన్లు తోమటం, ఇల్లు ఓడించడం , కళ్లపి కళ్ళకు చల్లడం, చిన్నపిల్లలను ఆడించడం, అనారోగ్యంతో ఉన్న వారిని చూసుకోవడం, వద్దులకు సేవ చేయడం, కిరాణం వస్తువులు తేవడం, పిల్లలను బడికి తీసుకు పోవడం, అలాంటివి పనులు చేసే వారి కోసం వచ్చేది జీవో నెంబర్ 60. ట్రైనింగ్ అండ్ డిపార్ట్మెంట్ జీవో 60ని (ఎల్ఏబి-2) ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 2011 నవంబర్ 1న విడుదల చేసింది. ఆడ, మగ ఎవరితో ఈ పనులు చేయించుకున్న నెల రోజులు పాటు ఆరు గంటలు పనిచేసిన నెలకు 2,747 రూపాయలు గంటన్నర గంటన చేస్తే 368 రూపాయలు ఎనిమిది గంటలు చేస్తే 6,800 తప్పకుండా ఇవ్వాలని జీవో చెబుతోంది. జీవో యజమానికి రూపాయలు పదివేల వరకు జరిమానా, ఏడాది నుంచి రెండేళ్ల వరకు జైలు శిక్ష, ఒక్కసారి రెండు అమలు చేసే వీలుంది.

లైంగిక వేధింపులు అధికం..



ఇండ్లలో పనిచేసే గహ కార్మికులకు యజమానుల నుంచి లైంగిక వేధింపులు అధికమయ్యాయి. వీరికి రక్షణ కల్పించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉంది. తెలంగాణ ప్రభుత్వం జీవో ప్రకారం కనీసం వేతనాలు ఇవ్వాలి. ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇచ్చి పీఎం, ఈఎస్ఐ అమలు చేయాలి.

\- నల్లవెల్లి కురుమూర్తి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి

సంఘం తోనే న్యాయం..

సుమారు 30 ఏళ్ల నుంచి ఇళ్లల్లో పనిచేస్తున్న. శాసన గుట్ట ఇతర ప్రాంతాల్లో పనిచేస్తుంటా. రూ.50 తీసుకున్నప్పటి నుంచి పనిచేస్తున్న నేడు వెయ్యి రూపా యలు ఇస్తున్నారు. ఒంటరిగా ఉండకుండా కుటుంబా నికి సహాయ పడాలని ఇళ్ళల్లో పనిచేస్తున్నాను. ఇన్నాళ్లు మిమ్మల్ని ఎవరూ పట్టించుకోలేదు. సంఘంతోనే న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నా.

\- వెంకటమ్మ, గృహ కార్మికురాలు

సాగుచేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలి

- వ్య.కా.స. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రములు



నవతెలంగాణ-కందనూలు

జిల్లాలో లావుని కమిటీలను పునరుద్ధరించి పేదలు సాగుచేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన ఆయన సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో పేదలు సాగుచేస్తున్న భూములకు సంబంధించిన పట్టాలు లేక అర్హులైన వారికి బ్యాంకుల నుంచి రుణాలు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే పట్టాలు ఇవ్వాలని కోరారు. భూమి లేని నిరుపేదలకు ప్రభుత్వం రూ. 12వేలు ఆర్థిక సాయం తక్షణం అమలు చేయాలన్నారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద చేసిన పనికి ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించాలన్నారు. నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా గ్రామాల్లో కూలీ రేట్లు పెంచాలని, కనీస వేతనాల చట్టాన్ని సవరించాలన్నారు. గతంలో ప్రభుత్వం ఇండ్ల స్థలాల కోసం గ్రామాలలో కొనుగోలు భూములను పేదలకు పంపిణీ చేయాలని ఇండ్ల నిర్మాణానికి ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు చింతము ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు నాగరాజు, భాస్కర్, బిచన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధ చెక్కు అందజేత



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని వెన్న చర్ల గ్రామానికి చెందిన శిరీష కుమారుడు రేశ్వంత్ అనారోగ్యంతో బాధపడుతూన విషయాన్ని మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్‌కు తెలుపగా ఆయన వెంటనే స్పందించి ఇట్టి విషయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్పందించి మెరుగైన వైద్య నిమిత్తం 15,000 రూపాయల సీఎం రిలీఫ్ అని చెక్కును మంజూరు చేయించారు. ఇట్టి చెక్కును బుధవారం బాధితురాలు శిరీషకు గ్రామ మాజీ ఎంపీటీసీ రవికుమార్, మాజీ ఉప సర్పంచ్ పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగూరి రాంప్రసాద్ లు బాధితురాలు శిరీషకు మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ 15వేల రూపాయల చెక్కును అందజేశారు. ఆపద సమయంలో మెరుగైన చికిత్స నిమిత్తం ప్రభుత్వం నుండి సహాయ నిధిని మంజూరు చేయించిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు, ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్‌కు, గ్రామస్తులకు శిరీష, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంటి పిల్ల రాముడు, వంగూరి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న కేంద్రం

- సీపీఐ జిల్లా కార్యదర్శి బాల్ నరసింహ



నవతెలంగాణ-బిజినేపల్లి

దేశ అభివృద్ధికి తిరోధకాలిచ్చిన కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు కారుచౌకగా దోచిపెడుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి బాల్ నర్సింహులు విమర్శించారు. మండల కేంద్రంలోని ఎంజేఆర్ గార్డెన్స్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్రం దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ విధ్వంసాని కోరుకుంటున్నారని విమర్శించారు. దేశంలో స్థూల జాతీయోత్పత్తి పెరుగుదలను కాగితాల్లో చూపుతున్న క్షేత్రస్థాయిలోని పేదల బతుకులో మార్పు లేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా గద్దెనెక్కిన మోదీ సర్కార్ కోటి ఉద్యోగాల పేరుతో యువతను మోసం చేసిందని, రైతుల ఆదాయానికి గండి కొట్టిందని మొత్తానికి మోడీ పాలనలో మానవ హక్కులు ప్రమాదంలో పడ్డాయని విమర్శించారు. హిడెన్ బర్గ్ ఆరోపణలపై తీవ్ర దుమారం రేపుతున్న నేపథ్యంలో చైర్మన్ మాధవి బచ్ రాజీనామా చేయాలని, అదాని గ్రూప్ పైన వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించేందుకు జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరించడం లోపభూయిష్టమైన విధానాల కారణంగా హక్కులు, జీవనోపాదులు నిరాకరించడం అన్యాయమన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టాల్లో తిరిగి ప్రజలు స్వాతంత్ర పోరాటం చేసేవిధంగా ఉన్నాయన్నారు. ఢిల్లీలో జరిగిన మద్యం కుంభకోణంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిలను విచారణ పేరుతో జైల్లో పెట్టిన కేంద్రం లక్షల కోట్ల అవినీతి ఆరోపణలు ఎదురుకొంటున్న చైర్మన్ మాధవి బచ్ పై సిట్‌తో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకు పరిపాలన కొనసాగించాలని రాష్ట్ర రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ బ్యాంకు రుణ ఖాతాల ఆధారంగాప్రతి రైతుకు మాఫీ జరిగేలా చూడాలన్నారు. వలసలు, కరువు జిల్లాగా పేరున్న ఉమ్మడి జిల్లా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులకు గతంలో చేసిన పనులకు బకాయిలు చెల్లించి నిధులు కేటాయించామని చెప్పడం సరైనది కాదన్నారు. కరువు జిల్లాలో కష్టాలు తెలిసిన వ్యక్తిగా కెఎల్ఐ, నెట్టెంపాడు తదితర ప్రాజెక్టులకు నిధులు కేటాయించి వ్యవసాయమే జీవనాధారంగా బతికే పాలమూరు రైతాంగం కష్టాలు తీర్చాలని కోరారు. రాష్ట్రంలో ఉపాధి హామీ మధ్యాహ్న భోజనం పేదలకు రావాల్సిన డబ్బులు వెంటనే ప్రభుత్వం చెల్లించాలని కోరారు. పేదలకు పక్క ఇల్లు నిర్మించాలని కాంగ్రెస్ రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా అడుగులు వేసేలా పాలమూరు జిల్లా ముఖ్యమంత్రితో చర్చలు చేస్తామన్నారు. మండల కార్యదర్శి పులిదండ కృష్ణాజీ అధ్యక్షతన జరిగిన సీపీఐ మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఈర్ల చంద్ర మౌళి, సీపీఐ కౌన్సిల్ సభ్యులు మంగపేట శ్రీనివాసులు, ఏఐటీయూసీ నాయకుడు చిన్నపాగ శ్రీను, మండల నాయకులు ధనబాబు, నారాయణ, రాములు, మల్లయ్య, సాయిలు, యాదయ్య పాల్గొన్నారు.

కరెంట్ కోసం కుక్క దీక్ష

- సోషల్ మీడియాలో వీడియో వైరల్



నవతెలంగాణ-నర్వ

గత రెండు మూడు రోజులుగా ఎండలు విపరీతంగా ఉండడంతో పంట పొలాలకు నీరందకపోవడంతో పాటు నిరంతర విద్యుత్ కోసం మరమ్మతు, అక్కడక్కడ చెట్ల మధ్యలో ఉన్నటువంటి వైర్లను సరిచేయడం తదితర వాటితో కరెంటు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఓ సమయంలో కరెంటు లేకపోవడంతో వీధి కుక్క ఓ ట్రాన్స్‌ఫార్మర్ కట్టపై పడుకొని దీక్ష చేస్తున్నట్లు కనిపించింది.

దీన్ని గమనించిన రైతు కరెంటు కోసం దీక్ష చేస్తుందని వీడియో తీసి ఇతరులకు వాట్సప్ చేయడంతో ఆ యొక్క వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. కరెంటు రావాలి రావా లంటూ నిరసన చేస్తున్న విధంగా కుక్క ట్రాన్స్‌ఫారం కట్టపై పడుకుంది. కరెంటు వచ్చేంతవరకు ఇక్కడి నుండి కదిలేదే లేదని డిమాండ్ చేస్తున్నట్లు కూర్చున్నది అని పలువురు సెటైర్లు వేసుకుంటూ ఆ వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. ఈ దృశ్యం నర్వ మండల పరిధిలోని రాయికోడు గ్రామంలోని కొత్త చెరువు దగ్గర ఒక రైతు పొలం వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర కనిపించింది.

వెన్నచర్ల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

కోడేరు మండలం నుండి బయలుదేరే ఎక్స్‌ప్రెస్ హైదరాబాద్ వెళ్లే ఆర్టీసీ బస్సును తీగలపల్లి, బావాయిపల్లి, పెద్దకొత్తపల్లి వచ్చి నక్కలపల్లి, వెన్నచర్ల మీదుగా పాలమూరు-రంగారెడ్డి కట్టమీద నుంచి నాగర్‌కర్నూలు వెళ్లి అక్కడి నుంచి హైదరాబాద్ వెళ్లే విధంగా నడిపించాలని, అలాగే నాగర్‌కర్నూల్ నుండి వెన్నచర మీదుగా పెద్దకొత్తపల్లికి వచ్చే ఆర్టీసీ బస్సును నియోజకవర్గమైన కొల్లాపూర్ వెళ్లే విధంగా నడిపించాలని, వెన్నచర్ల గ్రామస్తులు జెట్టి కురుమయ్య, వంగూరి రమేష్ బాబు, ఓర్సు చిన్న సుల్తాన్, ముచ్చబోతు శంకర్, ఇరుగు దిండ్ల మల్లేష్‌లు బుధవారం నాగర్‌కర్నూల్ డిపో మేనేజర్ యాదగిరికి వినతి పత్రాన్ని అందజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. డిపో మేనేజర్ వెంటనే స్పందించి రూట్ మ్యాప్‌ను చూసి ఆర్టీసీ బస్సులను నడిపే విధంగా చూస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. డిపో మేనేజర్ హామీ ఇచ్చినందుకు గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉర్సు చిన్న సుల్తాన్, కుంటి పిల్ల రాముడు, గడ్డికపుల ఎల్లయ్య, ఓరుసు బంగారయ్యలు పాల్గొన్నారు.